THE ANDHRA PATRIKA, MADRAS.

పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్రగ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARARAO

తెలుగు మెఱుగులు
(గ్రంథకర్త)
కీ॥ శే॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1.

Regd. No M 1118 | సంపుటం 37 | సంచిక నెం 284 | వికృతి సం॥ పుష్య శు॥ నవమి మంగళవారం 16-1-1951 | విడిపత్రిక వెల 1 అణా.

'నిర్వివాదమైన జిల్లాలతో వెంటనే ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయాలి'

భారత రిపబ్లిక్ అధ్యక్షుని అభ్యర్థిస్తూ ఆంధ్రమహాసభ తీర్మానం

విశాలాంధ్రమే లక్ష్యమని ఉద్ఘాటన

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

గుంటూరు, జనవరి 15: విశాలాంధ్రనిర్మాణమే తమ చరమ లక్ష్యమని ఉద్ఘాటించుచూ, నిర్వివాదమైన 12 జిల్లాలతో వెంటనే ఆంధ్ర రాష్ట్రమును యేర్పాటు చేయవలసినదిగా భారత యూనియన్ రిపబ్లిక్ అధ్యక్షుని అర్థించుటకు, నిన్న నేడు ఇక్కడ గాడిచర్ల హరిసర్వోత్తమ రావుగారి అధ్యక్షత క్రింద జరిగిన, 25 వ ఆంధ్రమహాసభ తీర్మానించినది.

7 పూర్తి రాష్ట్రాలు గల యీ తీర్మానాన్ని గుళ్లపల్లి పున్నయ్య శాస్త్రిగారు ప్రతిపాదించారు. ముద్రాసు రాష్ట్రంలోని నిర్వివాదమైన తెలుగుజిల్లాలతో ఆంధ్రరాష్ట్రాన్ని యేర్పాటు చేయవలెనని, బళ్ళారి, మధ్యప్రదేశ్, మైసూర్‌లోని తెలుగుజిల్లాలను ఆంధ్రరాష్ట్రంలో కలుపవలెనని, విశాలాంధ్ర నిర్మాణానికి అనువుగా హైదరాబాద్ సంస్థానాన్ని విడగొట్టాలని తీర్మానంలోనున్నది. అగ్రహారాయక్షత్రుని వేదికను, నిధిజన సంఘ ప్రముఖులను ప్రతిపాదికగా గ్రహించి, ఆంధ్ర రాష్ట్రమును ఏర్పాటు చేయవలసినదిగా మహాసభ కార్యవర్గం, భారత రిపబ్లిక్ అధ్యక్షుణ్ణి అర్థించవలెనని తీర్మానము కోరుచున్నది.

"సరిహద్దు వివాదములన పరిష్కరించుటకు గాను, హైకోర్టు న్యాయమూర్తి గాని, ఆ హోదాకు తగ్గినవారిని గాని పరిష్కర్తగా నియమించాలని ప్రభుత్వమును కోరవలెనని ఈ కోర్కెలను భారతప్రభుత్వం నిర్లక్ష్యం చేసియెడల, శాసన సభలలోని ఆంధ్ర సభ్యులు మూడు నెలల వరకూ తెలుగులోనే మాట్లాడవలెను మూడు నెలలలోగా ప్రభుత్వ వైఖరిలో మార్పు కాకపోయిన, తగిన వ్యవధితో ప్రభుత్వమునకు నోటీసు యిచ్చి, ఆంధ్ర శాసనసభ్యులు రాజీనామా ఇవ్వవలెను అలా రాజీనామా యివ్వనివారికి ప్రజలు ఐదేండ్లవరకూ ఓటివ్వకూడదు అనంతరమని తోచే రీతుల, మహాసభ వచ్చే ఎన్నికలలో తన అభ్యర్థులను నిలబెట్టవచ్చు. ఆరు నెలల అనంతరం మహాసభ ఎన్నికల ప్రచారం మొదలు పెడుతుంది" అని తీర్మానంలో సూచించినది.

"అభివృద్ధి కార్యక్రమం సాధించుటకు గాను, ఒక అభివృద్ధి సంఘమును యేర్పాటు చేయవలసినదిగా మహాసభ కార్యవర్గమును యీ తీర్మానము కోరుచున్నది.

"కాంగ్రెస్ మంత్రులు తమ పార్టీ పాలను బహుదక్కా గామరచిపోయి వారని వచ్చే ఎన్ని

2-వ పేజీ చూడుడు

తప్పు రక్షణ వ్యవహారాలకే ఉపయోగపడేటు మనం ప్రత్యేక తీసుకోవాలి యూరపు దేశాల రక్షణ కార్యక్రమాలు త్వరగా పెరవేరాలంటే అమెరికా సహాయం అవసరం"

ఈ ధనాన్ని సేకరించుటానికి తాను పేపే పన్నులను ట్రూమన్ విధించిందేగాక కాని త్వరలోనే వెల్లడిస్తానని తెలియజేశారు.

వ్యయం ఇంకా పెరగవచ్చు

ట్రూమన్ బడ్జెట్ 7519 కోట్ల 40 లక్షల డాలర్లు సేకరిస్తున్నప్పటికి అసలు ఖర్చు పెట్టటం వచ్చేటప్పటికి ఇది ఇంకా కొన్ని వందల కోట్ల డాలర్ల వరకూ పెరగవచ్చునని భావించబడుతున్నది.

ప్రస్తుత పరిస్థితులు ఏ మార్పూ లేకుండా ఉంటే 1953, 1954 సంవత్సర బడ్జెట్‌లు ఎంతో ఎక్కువగా ఉండగలవనీ, వీటన్నిటి కోసం పన్నులను పెంచుమనీ, కొత్తపన్నులు వేయవలసినదనీ ట్రూమన్ కోరకతప్పదు. 1952 లో పన్నులను కనీసం 3 వేల కోట్ల డాలర్లు పెంచటానికి ట్రూమన్ ప్రతిపాదించవచ్చునని తెలుస్తున్నది.

అమెరికా ఆయుధ సమృద్ధికి 7 వేలకోట్ల డాలర్లవ్యయం

కాంగ్రెసులో ట్రూమన్ బడ్జెట్

వాషింగ్టన్, జనవరి 15 - 1951-52 లో అమెరికన్ ఆయుధోత్పత్తి కార్యక్రమాలకోసం 7,159 కోట్ల 40 లక్షల డాలర్లను మంజూరు చేయవలసినదని కోరుతూ ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు కాంగ్రెసుకి ఒక బడ్జెట్‌ని ప్రతిపాదించారు.

ఈ మొత్తంలో 41.42 కోట్ల 10 లక్షల డాలర్లు అమెరికన్ సాయుధబలాల అభివృద్ధికి 711 కోట్ల 20 లక్షల డాలర్లు మిత్ర రాజ్యాల సాయుధబలాభివృద్ధికి వినియోగించబడుతుంది. శాంతి సమయంలో ఇంత పెద్ద బడ్జెట్‌ని ఎంతకుముందు అమెరికా యెన్నడూ ప్రతిపాదించలేదు. ఇది కిందటి బడ్జెట్‌కన్నా 100 కి 76 వంతులు పెరిగినది.

ఈబడ్జెట్ ఆవశ్యకతను ప్రెసిడెంట్ ట్రూమన్ యీ కిందివిధంగా వివరించారు:

"ఆసియాలో స్వేచ్ఛ మీద కమ్యూనిస్టులు చేసిన దాడివల్లనూ, ఇతర ప్రాంతాల స్వాతంత్ర్యానికి కలిగిస్తున్న ప్రమాదంవల్లనూ అమెరికన్ ప్రజలమీద అనేక బాధ్యతలు వచ్చిపడినవి. ఈబడ్జెట్‌ని ఆర్థవ్యవస్థ ఒక కొలతగా తీసుకొనవచ్చును. విదేశ మిత్రులకు ప్రత్యేకించబడ్డ మొత్తంలో పన్నుభాగం ఆయుధాల సప్లయికి వినియోగించబడుతుంది.

ఈ అదనపు వ్యయంవల్ల 4 ప్రధాన కాలు సమకూర్చగలవు అని ఇవి—(1) మన ప్రత్యక్ష సాయుధబలాల సంఖ్యను పెంచటం (2) మన బలాలకు కావలసిన ఆధునిక పరికరాలను సప్లయి చేయగల వ్యవస్థను బలపరచటం (3) అవసరమైనప్పుడు ఇంకా పెరగగల అమెరికన్ సాయుధ బలాలకు కావలసిన పనిని సమకూర్చటం (4) అవసరం వచ్చినప్పుడు అతి త్వరలో సంపూర్ణ సన్నాహాలను చేయటానికి తగినట్లుగా ఉత్పత్తిని పెంచటం

సాయుధ బలాల పెంపకం

అరు నెలల కిందట మన ప్రత్యక్ష సాయుధ బలాల సంఖ్య 15 లక్షలకు లోపుగా ఉండేది. ఇప్పుడది 25 లక్షలకు పెరిగినది. ఈ బడ్జెట్ వల్ల 85 లక్షలకు పెరుగుతుంది.

ప్రస్తుతం రేషన్ కార్డులు గానూ పైవ్యక్తి, పైమనిషి దళాల రిజర్వులు గానూ 21 లక్షలమంది స్త్రీ పురుషులు ఉన్నారు. వారి సంఖ్యను పెంచటానికీ, సంసిద్ధతను అభివృద్ధి చేయటానికీ బడ్జెట్‌లో అవకాశం ఉన్నది. అత్యంత ఆధునిక ఆయుధాల ఉత్పత్తిని పెంచటానికీ కీలక పదార్థాలను నిలవ చేయటానికీగూడా ఈ బడ్జెట్ ఉపయోగిస్తుంది.

యూరప్‌కి ఆయుధ సహాయం ముఖ్యం

యూరప్‌లో మన విధానానికి అట్లాంటిక్ ఒప్పందం గుండెకాయ వంటిది. ఇప్పుడు యూరప్‌కి మనం చేసే, ఆర్థిక సహాయం ఆ ప్రాంతపు ఆర్థిక అభివృద్ధికి, ఎక్కువగా ఆ ప్రాంతం

కేంద్ర ప్రభుత్వం యివ్వ వలసి వస్తుందనీ, ఉన్న పరకు తగ్గించు కొనుటకు అదటి ప్రభుత్వంవారు రేషను తగ్గించి యుంగురు అంగుచే అన్ని రాష్ట్రాలలో తగ్గించ బడుచున్నదనీ కోరారు. మదరాసులో బియ్యం రేషను తగ్గించ వలసిన అవసరం వుందనుకుంటాను

శ్రీ తిరుమల రావుగారు రేపు సెక్రటేరియటులో జిల్లా కలక్టరుల సభకు హాజరగుదురు 17 వ తేదీ చెన్నరాష్ట్రమున కేలం పెంచుటను గూర్చి చర్చించే నిపుణుల, ఉద్యోగుల సభయందు పాల్గొందురు

సంచార కార్యక్రమం

17 వ తేదీ రాత్రి మెయిలులో కలకత్తా వెళ్ళి, 20 తేదీ పూరీ మానుకొని 21 తేదీ ఉదయం విజయనగరం వత్తురు. 22 అరకు లోయ మీదుగా 23 సాయంకాలం కొరాపుట్ వెళ్లి 24 వ తేదీ వత్తురు. 26 వరకు అగట్టు నుండి 27 ఉ, తెలవాడి వచ్చి, 28 ఢిల్లీకి పయనమగుదురు.

సంస్థానమంతటా గ్రామపంచాయతీలు

నికిందరాబాదు జనవరి 14: వారి వారి నిర్వహణ వ్యవహారాలను వారువారే ఎప్పటికప్పుడు నిర్ణయించుకొని నిర్వహించేందుకువీలుగా సంస్థానమంతటా ప్రతిగ్రామంలోనూ త్వరలోనే గ్రామ పంచాయతులు నిర్మింపబడవున్నవి

ఈ సంగతిని స్థానిక స్వపరిపాలన మంత్రి హుల్సుంద్ గారు దీగారు సికిందరాబాదులో ఒక పెద్ద సభలో వెల్లడిస్తూ ఈ గ్రామ పంచాయతీలదట్టం ఇరుగుపొరుగు రాష్ట్రాల్లోని వాటికన్నా ఎంతో మెరుగా ఉన్నదని చెప్పారు

గ్రామపంచాయతులు తమ కాళ్లమీద తాము నిలబడేందుకు వీలుగా పన్నులు వసూళ్లు చేసుకొనుటకు సర్వులకు అధికార మివ్వడ మవుతుందని ఆయన చెప్పారు

గాంధీజీసమాధివద్ద ఆలివ్ అంటు నాటే ఉత్సవం

గ్రీక్ ప్రజల కానుక

న్యూఢిల్లీ, జనవరి 15: ఏథెన్స్ పరిసరారణ్యాలనుండి తీసుకొని వచ్చిన ఒక ఆలివ్ అంటును రాజఘాట్ లో మహాత్మగాంధీ సమాధి వద్ద భారత ప్రభుత్వ దేశాంగ శాఖామంత్రి శ్రీ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ గారు నేటి ఉదయం నాటిరి. ఏథెన్స్‌లో సోక్రటిస్, ప్లేటోలు తమ జీవితాలు గడపిరి

గ్రీసు ప్రభుత్వం ప్రత్యేకంగా పంపిన ఈ ఆలివ్ రెమ్మను ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ ఇంజనీరింగు సదస్సులలో పాల్గొనడానికి వచ్చిన గ్రీసుప్రతినిధి పెట్రోలోస్ తమతో తీసుకొని వచ్చిరి

దానిని శ్రీ రాజగోపాలాచారి గారికి సమర్పిస్తూ అది "ప్రపంచ శాంతి, పునర్నిర్మాణాలకు చిహ్నంగా ఉండాలని ఆశిస్తూ" నట్లు పెట్రోపోలస్ చెప్పెను

భారత దేశం తరఫున దానిని స్వీకరిస్తూ శ్రీ రాజగోపాలాచారిగారు ఇలా చెప్పిరి- "సోక్రటిస్, గాంధీలు ఒకే తరగతికి చెందిన మహనీయ వ్యక్తులని చరిత్ర ఉద్ఘోషించగలదు. వారిరువురి పవిత్రమైన ఆత్మలు మానవజాతికి ఎప్పుడూ మార్గదర్శకంగా ఉండాలని ఆశించుచున్నాను

"మహాత్ముడు సోక్రటిస్ పరలోకే జీవించి, ఆయన పరలోకే తాను ప్రేమించిన ప్రజల హృదయాలలో తన ఆసువులను కోల్పోయెను.

ఆలివ్ రెమ్మనాటడం ముగిసిన తరువాత రాజాజీతో కలిసి పెట్రోపోలసు గాంధీజీ సమాధి వద్దకుపోయి, సమాధిపై పుష్పాలను ఉంచి, తన భక్త్యంజలి సమర్పించెను.

'సమితిలో నవచైనాకు రాజకీయవిజయం'

పెకింగ్‌లో జనరల్ వూ ప్రకటన

సాన్‌ఫ్రాన్సిస్కో, జనవరి 14 "విశ్వరాజ్యసమితిలో నవచైనా అఖండ రాజకీయ విజయాన్ని సాధించింది. ఫార్మోసా పై అమెరికన్ దురాక్రమణ జరిపినదని చైనా చేసిన ఆరోపణ సమితిలో ఓడించబడినప్పటికీ, దానివల్ల ప్రపంచమంతటలోనూ విశేష ప్రబోధం కలిగినది." అని సమితిలో నున్న చైనా ప్రతినిధివర్గ నాయకుడు జనరల్ వూ హ్సూ-చ్వాన్ పెకింగ్‌లో ఒక సమావేశంలో మాట్లాడుతూ చెప్పాడని తెలుస్తున్నది.

ఈయన ప్రసంగంలో కొన్ని ముఖ్యభాగాలను పెకింగ్ రేడియో ప్రసారంచేసింది

కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువకావటానికి తన కిందివి అంశాలు ముఖ్యకారణాలని జనరల్ వూ అన్నాడు

(1) పోలియట్ కాయకశ్వాస వదులుతున్న ప్రపంచ శాంతివాదులపక్షం కలవి విని ఎరుగనట్లుగా జలపటం

(2) మూవ్ పీటుంగ్ నాయకత్వాన చైనా కమ్యూనిస్టులు సాధించిన చరిత్రాత్మక విజయాలు.

(3) కొరియాలో ఉత్తర కొరియన్, చైనీయుల సాధించిన గొప్ప విజయాలు.

'కొరియాలో సమితి సేనల పోరాటం యథాప్రకారం సాగగలదు'

టోకియోలో మెకార్థర్‌తో రహస్య చర్చల అనంతరం జనరల్ కాలిన్స్ ప్రకటన

టోకియో, జనవరి 15 సమితిబలాలు కొరియాలోకి ఉంచి, పోరాడగలవని అమెరికా పదాతిబలాధ్యక్షుడు జనరల్ లాటన్ కాలిన్స్ నేడు ప్రకటించెను

గత రాత్రి టోకియోలో జనరల్ మెకార్థర్‌తో రహస్య సమావేశంజరిపి, యుద్ధరంగం దర్శించే నిమిత్తం అష్టమసైన్య కేంద్ర కార్యాలయానికి వెళిన సందర్భంలో ఆయన పై విధంగా చెప్పెను జనరల్ కాలిన్స్ ఇంకా ఇలా చెప్పెను: "మరి రెండు మూడు మాసాలలో కొరియాయుద్ధానికి సుశిక్షితులైన సైనికులను పంపించడం జరుగుతుంది. సమితిబలాలు కమ్యూనిస్టుసైన్యాల దాడిని నిరోధించగలవని మా దృఢమైన విశ్వాసం"

జనరల్ కాలిన్స్, జనరల్ వాండన్ బర్గలు గతరాత్రి జనరల్ మెకార్థర్‌తో రహస్యంగా సంప్రతించిరి.

వాన్లూకు దక్షిణంగా పోరాడే పర్వతమార్గాలను రక్షిస్తున్న దక్షిణ కొరియా సయ్యాలు మహా అపాయకరమైన పరిస్థితిలో ఉన్నట్లు కాలాన్ వార్తలలో ఉన్నది. అక్కడికి సైనికులు తరలిస్తున్న చేచాన్-టాన్సాంగ్ ప్రాంతంలోనికి కమ్యూనిస్టులు చొచ్చుకుని వస్తున్నారు

రెండు రోజుల క్రితం కమ్యూనిస్టులు పశ్చిమచుట్టున్న రహదారి తూడిలి నగరం యాంగ్ వాకను సమితి సయ్యాలు పునరాక్రమించినవి

ఎరిక్ చెందినవో తెలియని కొన్ని విమానాలు నిన్నటిరోజున సమితి సైన్యాలపై రెండుసార్లు బాంబు జరిపి, నాపామ్ (జెల్లీడ్ పెట్రోల్) బాంబులు ప్రయోగించినవి కమ్యూనిస్టు సయ్యాలు తమబాంబులు ప్రయోగించడం ప్రథమ పర్యాయం కొరియా యుద్ధం ప్రారంభమైనప్పటినుండీ సమితి సయ్యాలు నాపామ్ బాంబులు ఉపయోగిస్తూనే ఉన్నవి

40 మంది అధికారులు, 1908 మంది సయ్యనికులు కలిగిన ఒక కొలంబియా సయ్యదళం మరి మూడు నెలలలో కొరియాకు బయలు దేరుతుందని రేడియోజపాన్‌లో రేడియో ప్రకటించినది.

అవసరమైతే కొరియాలోని టర్కిష్ సయ్యాన్ని దళానికి సహాయంగా వచ్చే నిమిత్తం 1000 మంది టర్కిష్ సయ్యనికులు సంసిద్ధంగా ఉన్నారని అంకారానుండి వచ్చిన వార్తలో ఉన్నది

మాస్కోలోని అమెరికా రాయబారిగా పూర్వం వ్యవహరించిన అమెరికా కేంద్ర గూఢచారి శాఖాధ్యక్షుడు జనరల్ వాల్టర్ బిడెల్ స్మిత్, గూఢచారిశాఖ ఉపాధ్యక్షుడు మేజర్ జనరల్ అలెగ్జాండర్ బోలింగ్ టోకియోకు వచ్చారనీ, కొరియాలోని ప్రస్తుత యుద్ధ పరిస్థితిగురించి వారు స్వయంగా తెలుసుకుంటారనీ జనరల్ మెకార్థర్ కేంద్ర కార్యాలయం నేడు ప్రకటించినది.

వాషింగ్టన్‌నుండి వచ్చిన వారితో అతి రహస్యంగా ఉంచదగినది. వారు టోకియో చేరుకొనగానే పరిగా అర్థరాత్రి నుండు జనరల్ మెకార్థర్ తన కార్యాలయంనుండి యొక్కడికో వెళ్లెను

కొరియాలో సమితిబలాలను రెండిరించి పోరాడుతున్న చైనా సైన్యాలబలం గురించి అమెరికా ప్రభుత్వం తెలుసుకొనగోరు తున్న కారణం చేతనే గూఢచారి శాఖాధిపతులు ఇక్కడికి వచ్చినట్లు తెలుస్తున్నది యుద్ధతంత్రానికి సంబంధించిన ప్రధాన విషయాలపై సత్వరమే నిర్ణయాలు తీసుకొనవలసిన అత్యవసరం ఏర్పడినదట

అమెరికాలోని గూఢచారి శాఖలన్నిటిపై జనరల్ బిడెల్ స్మిత్ అధిపతిగా వున్న కేంద్ర గూఢచారి సంస్థ అధికారం కలిగి ఉన్నది

అమెరికా పదాతిదళాధిపతి జనరల్ లాటన్ కాలిన్స్, విస్తృత బలాధ్యక్షుడు జనరల్ హాయిట్ వాండెన్ బర్గ్ కూడా టోకియో చేరుకున్నట్లు అమెరికా రక్షణ శాఖ వాషింగ్టన్‌లో ధృవపరిచినది.

అమెరికా సహాయం తక్కువ

మద్రాసులో బియ్యం రేషన్

తిరుమలరావుగారి అభిప్రాయం

మదరాసు, జనవరి 15: శ్రీ వెంకటరాంతి తిరుమలరావుగారు, ఆహారశాఖ ఉపమంత్రి నిన్న సాయంకాలం తిరువన్నామలై నుండి మదరాసు వచ్చారు. నేడు మా ప్రతినిధి సందర్శించి, ఆహార పరిస్థితులు రేషను ప్రమాణం తగ్గిస్తారను వదంతుల గూర్చి ప్రశ్నించగా "మదరాసులో రేషను ప్రమాణమును నేడు బియ్యం తగ్గించబడుననుకోను మొత్తంరేషను తగ్గించుటగూర్చిగూడా యింకా నిర్ణయం కాలేదు" అని చెప్పిరి

ప్ర - కేంద్ర ప్రభుత్వంవారి అదేశాను సారం బొంబాయిలో రేషను తగ్గించిరి అన్ని రాష్ట్రాలలో అట్లే తగ్గించబడునని బొంబాయి వార్తలు తెలుపుచున్నవి పాటి యథార్థమేమని యడుగగా శ్రీ తిరుమలరావుగారు యిట్లు తెలిపిరి -

కేంద్ర ప్రధాన మంత్రి ఆహార కొరత విషయమున అన్ని రాష్ట్రములు కష్టం పరిపరూపంగా సంప్రదించాలని తెలిపియుండిరి బొంబాయి కోరిన అదనపు సప్లయి

తనశిరోజములకేది మంచిదో ఆమెకు తెలియును.

మీకు తెలియునా?

(కేశవర్ధిని వాడినవారిలో ఒకరి తల ఫోటో టచింగుచేయనిది)

తెలియకపోతే, ఆమె మార్గము ననుసరించి ఇప్పటి నుండే మీ శిరోజములకు కేశవర్ధిని వాడండి. ఈ కేశసంపద సర్వకాలము మీ సొమ్మే అవుతుంది.

క్రమము తప్పకుండ కేశవర్ధిని వాడితే, అది పెంకుల పొడవును, కాంతిని వృద్ధిపరచుటే కాక, మధ్యవయస్కులు మరియు తలపెంట్రుకలు నిండుగాను కుచ్చెద రెక్కలవలె నల్లగాను, నిగనిగలాడునట్లును వుండేలాగున చేయును.

కేశవర్ధిని

కేశవర్ధిని వాడి అందమైన కురులను పెంచుకొనండి.

గంటల పంచాంగం

వికృతి సం॥ పుష్య శు॥ నవమి
1951 సం॥ జనవరి 16 మంగళవారం
సు॥ నవమి రా 9 9 ధనిష్ఠ 24-0 వర్జ్యం సా 5.28 ల 7 11 కు

శు॥ దశమి జనవరి 17 బుధవారం
బు॥ దశమి రా 11-42 ధనిష్ఠ ప 9-50 వర్జ్యం రా 11-0 ల 12 48 కు

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర, యప్రియము తనమనంబున కగు దానొరులకునవి సేయకునికి పరాయణము పరమధర్మపథముల కెల్ల
(మహాభారతము)

వికృతి సం॥ పుష్య శు॥ నవమి
మంగళవారం

కామనువెల్తు ప్రధానులసభ

పదిరోజులు సమావేశమైన కామనువెల్తు ప్రధానుల సభ శుక్రవారము రాత్రి ముగిసినది. సమావేశము పరిసమాప్తి అయిన మీదట సాధారణముగా ఒక అధికారప్రకటన చేయుట కద్దు. ఈ పర్యాయము దానితో సంతృప్తిచెందక ఒక ప్రకటన కూడ చేసిరి.

నేటి అంతర్జాతీయ స్థితి క్లిష్టముగ నున్నది. యుద్ధమనునది మరుక్షణమున రాకపోవచ్చును. దాని నెవరు వాంఛించక పోవచ్చును. కాని యుద్ధభయము మాత్రము అందరిని వేధించుచున్నది. ఈ వాతావరణములో కామనువెల్తు ప్రధానుల సభ సమావేశమైనది. వారి ప్రకటన ఒక కార్యక్రమ ప్రణాళిక కాదు. అది ఒక విధానప్రకటన మాత్రమే.

కామనువెల్తు ప్రధానులు ఒక జాతీయులుగాని, ఒకే ప్రాంతీయులు గాని కారు. ప్రపంచములో విభిన్న దేశములకు చెందినవారు. వారి దేశీయులు ప్రపంచ జనాభాలో నాల్గవవంతు. కాబట్టి ప్రధానుల ప్రకటనలో తెలియజేసినట్లు, ప్రపంచమును వేధించుచున్న సమస్యలను చర్చించుటకు, చర్చించి వాటిని ఆకళింపు చేసికొనుటకు ప్రత్యేకముగా తగియున్నారు. ఈ చర్చలు తమకు ప్రత్యేక విషయ పరిజ్ఞానమును, ప్రత్యేక బాధ్యతా భావమును ఇచ్చినవని వారనుటలో అతిశయోక్తి ఏమాత్రమును లేదు. వారందరును సమష్టిగాను, ప్రత్యేకముగాను శాంతికి కట్టుబడిరి.

శాంతిస్థాపనా సమస్య అనునది యుద్ధమునకు గల కారణములను తొలగించుట. ఆ భావముతో కొన్ని సూచనలు చేసిరి అవి ఆర్థికములు, రాజకీయములు. నేటిస్థితి ననుసరించి వారిచర్చలందు దూరప్రాచ్య సమస్యలు ప్రముఖస్థానము వహించుట స్వాభావికము. దూరప్రాచ్యమునందు యుద్ధము సాగుచున్నది. అదృష్టవశాత్తు అది విస్తరింపలేదు. కాని దాని మూలకారణమైన సమస్యలను సమగ్రముగ పరిష్కరింపని యెడల అది విస్తరింపగల ప్రమాదమున్నది. ఆపరిష్కారమునకు మార్గమునుసూచించినది. ఐక్యరాజ్యసమితి ఆ మార్గమును అంగీకరించినది. రష్యా వ్యతిరేకముగ ఓటు చేసినది. మరికొన్ని దేశములుకూడ వ్యతిరేకముగ ఓటు చేసినవి. కాని వారివారి వ్యతిరేకతకు కారణములు వేరు. కాని వారిలో ఎవరి వ్యతిరేకభావమును సమర్థనీయముకాదు. కమ్యూనిస్టు చైనాభావము ఇంతవరకు తెలియలేదు. రష్యా వైఖరి వారి వైఖరికి సూచిక అని అనుకొనుట సామాన్యము. కాని వారు శాంతిని వాంఛించుచున్నయెడల కామనువెల్తు ప్రధానులు సూచించిన మార్గమును ఆమోదించవలెను. సమితి రాజకీయ కమిటీయందు రష్యా వ్యతిరేకముగ ఓటు చేసినప్పటికి, కామనువెల్తు ప్రధానుల, మహత్తర విజ్ఞప్తిని మన్నించెదరని ఆశించవచ్చును ప్రధానులు సూచించిన మార్గమును కనుక, రష్యా, కమ్యూనిస్టు చైనాలు, తిరస్కరించిన శాంతి దూరమై, యుద్ధము దగ్గరయగుట తథ్యము

పైనచెప్పినట్లు ప్రధానుల సమావేశము ఒక ప్రణాళికను సాధించలేదు. యుద్ధము వచ్చిన ఆయా ప్రధానుల దేశములు ఎవరిత్రోవను వారు వెళ్లుదురా లేక, సమష్టివిధానమును అవలంబించెదరా అను ప్రశ్న ప్రతివారికి స్ఫురించకమానదు. కాని ఆ ప్రశ్నకు సమాధానము వారిప్రకటనలో సుస్పష్టముగ కనుపడదు. ఆ విషయమున అభిప్రాయభేదములు వున్నట్లు పూర్వవార్తలు స్పష్టము చేయుచువచ్చినవి. అందుకు సంబంధించిన చర్చలు కొన్నిటియందు, భారత, పాకిస్తాను, సింహళ దేశములు పాల్గొనలేదు. అయితే, "ప్రపంచంలో ప్రజాస్వామ్య ధర్మబద్ధమైన పరిపాలన కొనసాగవలెనని మా దృఢవిశ్వాసము. ఈ ధర్మాన్ని నిలుపుటకు మేము, ప్రపంచరాజ్యము లన్నిటి సహాయముతోను, ఎట్టి త్యాగములనైనా చేయుటకు సిద్ధముగా నున్నాము ప్రపంచశాంతికి, పురోభివృద్ధికి ఇది అత్యవసరము" అని ప్రకటించుట చేత రక్షణ విషయమున వారి దృక్పథము వెల్లడి యగుచున్నది. ప్రజాస్వామ్య రక్షణకు వారు ఏకముగా నిలబడెదమని వ్యక్తము చేసిరి. ఆ విషయమే ఈ సమావేశము సాధించినవాటిలో ముఖ్యమనీ, అదే దానిని జయప్రదమొనర్చినదనీ చెప్పవలసి యున్నది. లండను టైమ్సు పత్రిక, ఈ సమావేశఫలితము లను, ఆశయములను చక్కగావిశదీకరించినది శాంతిసాధనకు మార్గములను అన్వేషించుటకు, పరస్పరాభిప్రాయములను అవగతము చేసికొనుటకు, అవసరములను తెలిసికొనుటకు ఎక్కువగా ఉద్దేశింపబడినది యుద్ధ ప్రణాళికకన్న, శాంతిసాధన ప్రణాళికే బాగుఆశయము ఆ విషయమున వారు కృతకృత్యులైరని చెప్పవచ్చును.

పంచాయతీలకు భూమి శిస్తులో కేటాయింపు

8 వేల పంచాయతీలకు మటుకు ప్రస్తుతానికి ఏర్పాటు

చెన్నపట్నం, జనవరి 15: మద్రాసు పంచాయతీ శాసనము పరిపరించి భూమి శిస్తు ఆదాయం 8 కోట్లనుండి 12½% పంచాయితీల పరిపాలన అభివృద్ధి నిమిత్తము మద్రాసుప్రభుత్వమువారు ఏర్పాటు చేయుటకలసి ఉండెను. ఆ ప్రకారము బడ్జెటులో ఒకకోటి రూపాయల వరకు తగులు ఉండునని ఒకప్పుడు ఎంచబడెను 80 వేల పంచాయితీలు ఏర్పడినప్పటికి ఒకకోటి అవసరము ఉండునియు, ఇప్పుడు 8 వేల పంచాయితీలకే ఇది పర్తింపగలదనియు తెలియుచున్నది ఇందు నిమిత్తం పంచాయతీ శాసనములో ఒక సవరణకూడ మద్రాసు ప్రభుత్వం వారు తేగలరని భావింపబడుచున్నది.

మంత్రివర్గ ఆర్థిక స్థాయి సంఘ సమావేశం

బడ్జెటునుగూర్చి చర్చలు

చెన్నపట్నం, జనవరి 15: మద్రాసు ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామిరాజా గారి అధ్యక్షతను మద్రాసు మంత్రివర్గ ఆర్థిక స్థాయిసంఘము సమావేశమగుచూ, ఈసాలు మంజూరు చేయవలసిన ప్రణాళికలనుగూర్చి చర్చచేసిరి. బడ్జెటు ఆదాయం, ఖర్చులు మూసుకున్నపుడు ఖర్చులు హెచ్చుగా అంచనాలలో కనిపించినా బడ్జెటు లోటులేకుండా దిద్దుటకు మంత్రివర్గంవారు నిర్ణయించినారని తెలియుచున్నది.

గ్రామాల్లో గృహ సౌకర్యాభివృద్ధికి 20 లక్షలు

తంజావూరు, జనవరి 14 రాష్ట్రంలోని గ్రామాల్లో ఇళ్ల కొరతను తగ్గించే నిమిత్తం మద్రాసు ప్రభుత్వం 20 లక్షల రూపాయలను ప్రత్యేకించినదని శ్రీ ఆపరేటివ్ సొసైటీల డిప్యూటీ రిజిస్ట్రారు చేరిక్కడి నెల్లడించారు.

'ప్రత్యేక ఆంధ్రరాష్ట్రనిర్మాణం ఎప్పుడు అన్నదే ప్రశ్న'

గుంటూరు మహాసభలో మెహతాబ్ ప్రసంగం: పారిశ్రామికాభివృద్ధిపై ఆంధ్రులు తమ దృష్టిని కేంద్రీకరించాలని ఉద్బోధ

['ఆంధ్ర పత్రిక' విలేఖరి]

గుంటూరు, జనవరి 18 "ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో పండిత జవహర్‌లాల్ నెహ్రూకుగాని, కేంద్రంలో తదితర మంత్రులకుగాని అభ్యంతర మేమీలేదు. భాషాప్రయుక్త రాష్ట్రవిభజన సూత్రానికి వారంతా కట్టుబడి ఉన్నారు. కాని ఆంధ్రరాష్ట్రమును యెప్పుడు నిర్మించాలన్నదే ప్రశ్న? (నవ్వు) పెనక ఒరిస్సారాష్ట్ర నిర్మాణప్రసక్తి వచ్చినపుడు అదిపడ్డు అని నేను ప్రచారం చేశాను," అని హరికృష్ణ మెహతాబ్ గారు 25 వ ఆంధ్రమహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ ఉద్బోధించారు.

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణమనేది ఒక రాజకీయ సమస్య అనుకోవటం పరిష్కారానికి రాజకీయ జాడలు పూనుకొని కృషిచేస్తారు కాని యీలోగా ఆంధ్రప్రాంతమును, హరిజనులకంగా తదితర విధంగా అభివృద్ధి చేయుటకు మీరు ఒకసంఘంగా పనిచేయండి మీకు జాచేయూత సహకారాలను సంపూర్ణంగా యివ్వగలనని మాటయిస్తున్నాను రాష్ట్ర నిర్మాణం విషయంలో గూడా జాతీయ సంపదనలేకుండా తోడ్పడతాను" అని గౌ॥ హరికృష్ణ మెహతాబ్ గారు ఉద్ఘాటించారు.

ముప్పది ఐదేళ్లకాలు కాపట్లలో శ్రీ బయ్యా బరసింహశర్మ అధ్యక్షతన క్రింద ఏకగ్రీవంగా చేసిన ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర తీర్మానాన్నే తిరిగి ఈవాడూ చేయటానికి ఆంధ్ర జిల్లా ప్రతినిధులు దాదాపు 290 మంది దేశోద్ధారకనగరంలో సమావేశమయ్యారు ఇరువదివాలుగు మహాసభలలో ఇదే తీర్మానం తుణ్ణంగా చర్చింపబడి ఆమోదింపబడింది 1918 నాటి తీర్మానమే నేటి స్థితికి మందు ఆ నాటినుంచీ ఆ తీరని తీర్మానాన్నే వింటూ గడుపుతున్న ఉన్నవ లక్ష్మీనారాయణగారు భువనవిజయము వేదికను అలంకరించారు చుట్టుప్రక్కల శాస్త్రాల్లో పడిపోయిన ఆంధ్రుల ప్రతినిధులు, మూలూలు ప్రకారము మహాసభకు వచ్చారు ఆంధ్రప్రాంతం తీర్మానాలదేశము నాటి స్వయం పరిపాలిత రాష్ట్రం అయితే త్వరలో సగర్వంగా చూడ్డామని శాంతించే వారు ముఖ్యంగా కాళ్ళకితరాంధ్రులు అనేకులు ప్రతి జిల్లా నుంచీ వచ్చారి

పట్టాభి పూర్ణప్రజ్ఞాచార్యులుగారు, జమ్ములమడక మాధవరామశర్మగారు నేటి పాయం త్రం 5 గంటకు మహాసభలు రంధంలో మంగళ వాద్యకాలుచేశారు. మమ్మలనేని శివలింగయ్య రాష్ట్రగానం చేశారు తర్వాత గుంటూరు పురప్రజల సంఘాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటప్పయ్యగారు, మెహతాబ్ గారికి హారిసర్వోత్తమ రావుగారికి సన్మాన పత్రాలు సమర్పించారు. సుళ్ళపల్లి పున్నయ్యశాస్త్రి సభాధక్షులకు ఆహ్వానం చెప్పిన మీదట శ్రీ హరికృష్ణ మెహతాబ్ ఇలా ఉపన్యసించారు:

మెహతాబ్ ప్రసంగం

తెలుగులో మాట్లాడజాలనందుకు విచారిస్తున్నాను. నేను యీ మహాసభకు ప్రారంభోత్సవం జరపాలని దాదాపట్టాభిగారు చెప్పేవరకు, మీ మీ ప్రాంతపు సమస్యల్ని చర్చించేటకాశం లభిస్తున్నదనుకా అని చాలా సంతోషించాను.

ఇలాంటి మహాసభలు దేశంలో, ఏడో ఒకచోటనో, ప్రతి ప్రాంతంలోనూ జరుగుతూ ఉంటేనే తుదకుణం మార్పుల్ని చూస్తున్నది నేటి ప్రపంచం. ఇదిచాలా విచిత్రకాలం. ఇక్కడ ఏమేమి మాట్లాడాలని ఇంతకు ముందు ఆలోచించగా, జాతిసమస్య ఆంధ్రుల పూర్వచరిత్ర పైకిపోయింది. కాకతీయుల కాలంలో జాతిసమస్య ప్రయాణించింది. ఆకాలంలో ఇక్కడి జాగార్జునకొండ పెద్ద విద్యాకేంద్రం. ఇక్కడినుంచి దేశంలో పలుమూలలకు మహాదేశకులు వెళ్లేవారు. నాగార్జునకొండ దగ్గరున్న కాసరాల్లో కటక్ జిల్లాలోని పుష్పగిరి, శ్రీశైలి (భువనేశ్వరం) ఈ మహా అధ్యాయాలు పోయి వసించిన స్థానాలు గా లుగా పేర్కొనబడ్డాయి ఆకాలం యీ సంకుచితత్వాలు ప్రాంతీయాభిమానాలు లేవు ఒక ప్రాంతపు సంస్కృతి మరొక ప్రాంతపు సంస్కృతిపై తన ప్రతిభను ప్రసారించింది ఆప్రాంతపు గొప్పతనాన్ని తనలో దీర్ణించుకొంది ఒరిస్సావారిలో అనేకులు ఇంటిపేర్లు తెలుగువి జగన్నాథాలయం లో కళ్ళపడే అనేక పేర్లు తెలుగువి బహుళ ఆ తెలుగు పదాల్ని మీరుగూడా విస్మరించి ఉంటారు ఆ పాత తెలుగు తూనాకాలేదు ఆ కాలు తెలుగుదేశం ఒక విజ్ఞానకేంద్రం

భారతదేశంలో ప్రతిఒక్క ప్రాంతమూ సంస్కృతిలో ఒక విశిష్టతగణించుకుంది, కాని ఆ సంస్కృతులన్ని కలిసి దివ్య ప్రకాశాన్ని స్తాయి. అసలు ఇంతివరకూ మన సంస్కృతిని అర్థంచేసుకున్నవారు చాలా తక్కువ. దేశాన్ని సాంస్కృతిక ఖండాలుగా అర్థంచేసుకోటానికి మనం అలవాటుపడ్డాము ఆ పద్ధతిని అవలంబించటం యింకా సాధ్యపడలేదు.

జాతీయోద్యమంలో ఆంధ్రులస్థానం చాలా ఉన్నతమైంది. కాని ఆంధ్రులు అతి జాతీయవాదులు! ప్రతిఉద్యమంలో పాల్గొన్నారు నిజమే కాని మనం చాలా క్లిష్టపరిస్థితిలో ఉన్నాం మన జాతీయచైతన్యం విమర్శకులకు నిలవాల్సినకాలం ఇది కాంతి కిరణసమస్య, ఆహారసమస్య మొదలైన సమస్యల పరిష్కారం కావాలి భారతదేశంలో ఏ మూల కష్టంవచ్చినా అది మనఅందరికష్టమూ అనేభావం ఉండటంచే చాలాకష్టం

ఆంధ్రప్రాంతాభివృద్ధి అవశ్యకత

భారతదేశంలో తూర్పుతీరం అభివృద్ధి చెందనిప్రాంతం ఒక్క కలకత్తామాత్రం, ఆ నాటి బ్రిటిష్‌వారికి అనుకూలమైన చోటుగా ఉండికాబట్టి, అభివృద్ధి చెందింది అందువల్ల కాంగ్రెసు పాలకులు ప్రాంతము, ఒక ప్రాంతీయ రాష్ట్ర ప్రభుత్వంక్రింద ఉండి ప్రత్యేకాభివృద్ధిని పొందటం ముఖ్యమని భావించి, భాషారాష్ట్ర నిర్మాణ సూత్రాన్ని అవలంబించారు అయితే మనం ఎప్పుడూ గతి నిర్ణయాల్నే పట్టుకొని పాకులాడకూడదు నేటి జాతీయవాదాల్ని విస్మరించకూడదు మీరు ఈ ఆంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అభివృద్ధి అన్ని ప్రాంతాల్లో అయితేనే దేశమంతా అభివృద్ధి చెందుతున్నదనాలి మీరు తూర్పు ఉపకూలంలో మరో ప్రాంతం వాడొచ్చి ఇక్కడ పాలన చేస్తున్నారు అప్పుడు పరాయి వాడొచ్చి పడ్డాడే అని విచారిస్తారు, విమర్శిస్తారు, అందుకనే నేను ఏ ప్రాంతాభివృద్ధి ఆ ప్రాంతీయుల్నే సాధారణంగా పోత్సహిస్తూ ఉంటాను మీరు కావేయాలి సహకారాల్ని సంపూర్ణంగా ఇవ్వగలనని మాట ఇస్తున్నాను ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ విషయంలో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు గాని మరెవ్వరికి గాని అభ్యంతరం లేదు కాని ఎప్పుడు నిర్మించాలనేదే ప్రశ్న (నవ్వు) పెనక ఒరిస్సారాష్ట్రనిర్మాణ ప్రసక్తి వచ్చినప్పుడు, అది పడ్డుఅని నేను ప్రచారం చేశాను. రాష్ట్ర నిర్మాణ మనేది ఒక రాజకీయ సమస్య. జాస్లో కొంత మంచి కొంత చెడుకు ఉన్నాయి కాని అభివృద్ధి కార్యక్రమాలు అంత మంచివే మీ విద్యావిధానాలు ఎంత గొప్పవి! కాని రాజకీయాలకు సంబంధం లేదు రాష్ట్ర సమస్య పరిష్కారానికి రాజకీయ జాడలు పూనుకొని కృషి చేస్తారు. కాని ఆంధ్ర ప్రజానీకపు కర్తవ్యం మేము మీరు అభివృద్ధి సంఘంగా పని చేయండి రాష్ట్రం లేనందువల్ల అభివృద్ధి కార్యక్రమం సంటుపడదు బెంగాల్‌లో ఇతర రాష్ట్రాలవారు వచ్చి వ్యాపారం సాగించే పరిస్థితి పెద్ద పెద్ద కాలే — టాగూరు వంటివారు కూడా బాధపడ్డారు కాంగ్రెసు వారు 1928 లో పటిష్ఠ కేంద్రంగల ప్రభుత్వం కావాలని సూచిస్తూ తీర్మానించారు. అదేది అనుకూలించిన రాష్ట్రీయ స్వపరిపాలన అనే ఉండేదికాదు రోజులుమారాయి ఆ తీర్మానం కూడా మారిపోయింది. రోజు రోజుకూ నేడు అభివృద్ధి కార్యాలు ముఖ్యం

అల్ప సంఖ్యాకుల్ని గౌరవంతో మాట్లాడి సరిగా మన్నించడం ప్రజాస్వామ్య స్వభావమను అవలంబించిన అధిక సంఖ్యాకుల ధర్మం మనం ఇంకా ప్రజాస్వామ్య తత్వానికి అలవడలేదు మీకు ఎట్టి సహాయం కావాల్సి వచ్చినా నేను ఉన్నాను. నేను అల్ప సంఖ్యాకుల రక్షణకు పనిచేయ సంకల్పించిన వాడను పురపాలక సంఘానికి, మహాసభకు వారికి కృతజ్ఞుడను"

అధ్యక్షోపన్యాసం తర్వాత, భావరాజు సూర్యనారాయణగారు సందేశాల్ని చదివారు. బాపూజీ, పట్టేల్ కొండావెంకటప్పయ్య, పరోజనీదేవి, అరవిందయోగి, రమణమహర్షి, నెహ్రూజీ, వెంకటశాస్త్రి, జవహరుంచి నేపాల్రి శర్మ, వేటూరి ప్రభాకరశాస్త్రి గార్ల సందేశాలకు సంతాపం తెల్పుతూ మహాసభలో తీర్మానించి, నేటి బహిరంగ కార్యక్రమం ముగింపు చేశారు. శ్రీమతి తోటపల్లి కనకమ్మ వందేమాతరం గానం చేసింది

నాట్య ప్రదర్శనం

గతరాత్రి దేశోద్ధారకనగరంలో చి॥ ఉమామహేశ్వరి, చి॥ కృష్ణకుమారి భారతి నాట్య ప్రదర్శనం చేశారు

---

18 వ తేదీ ఉదయం 6 గంటలకు విజయవాడ నడ్డ ఆకాశంపై 1 అడుగు నీరు ప్రవహించుచున్నది.

ఆంధ్రకాంగ్రెస్ ప్రతినిధి ఎన్నికల కార్యక్రమం

విజయవాడ, జనవరి 12: అఖిలభారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీచే నియమింపబడిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు యెన్నికోద్యోగి శ్రీ యస్ కె పాటిల్ ప్రతినిధి శ్రీ మహాశిద్దేగారు ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెసుప్రతినిధి యెన్నికలకు ఆయాజిల్లాలలో యీ క్రింది కార్యక్రమము నిర్ణయించారు

ఎన్నికల సౌకర్యంకొరకు, రాష్ట్రాన్ని తొమ్మిదిప్రాంతాలుగా విభజించి ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క ప్రతినిధిని పంపెదరు వారే పోలింగ్ ఆఫీసర్లుగను, రిటర్నింగు ఆఫీసర్లుగనుపుండి ఆయా ప్రాంతాలలోని ప్రతినిధి నియోజకవర్గములలో కాంగ్రెసు ప్రతినిధియెన్నికలు జరిపించెదరు పోలింగ్ అనంతరము యెక్కడికక్కడే బ్యాలెట్ పెట్టెలను తెరచి ఎన్నికల ఫలితములను వారే ప్రకటించెదరు ఎన్నిక బ్యాలెట్‌పద్ధతిపై అఖిలభారత కాంగ్రెసుసంఘంవారిచే నిర్ణయింపబడిన కాంగ్రెసుప్రతినిధి యెన్నికల నియమములప్రకారం జరుగును

ఎన్నికల కార్యక్రమము

శ్రీకాకుళం జిల్లా

20 ఛత్రపురం (ఉ గం 8 నుండి 11 వరకు) ఛత్రపురం ట్రావెలర్స్ బంగళా, ఇచ్ఛాపురం (సా. 4 నుండి 7 వరకు) ఇచ్ఛాపురం ట్రావెలర్స్ బంగళా, 21-వ కాశీబుగ్గ (ఉ 8 నుండి 11 వరకు) కాశీబుగ్గ ట్రావెలర్స్‌బంగళా, పలాస (సా 4 నుండి 7 వరకు) పలాసమిడి ట్రావెలర్స్‌బంగళా, 22వ టెక్కలి కాలేజీ (ఉ 11 నుండి 3 వరకు) టెక్కలి ట్రావెలర్స్‌బంగళా, (2 నియోజకవర్గములు), 23 వ నరసన్నపేట కాలేజీ (ఉ 11నుండి సా 5 వరకు) నరసన్నపేట ట్రావెలర్స్‌బంగళా, (2 నియోజకవర్గములు), 24 వ శ్రీకాకుళం కాలేజీ (ఉ 11 నుండి సా 5 వరకు) ఆముదాలవలస ట్రావెలర్స్‌బంగళా, (2 నియోజకవర్గములు), 25 వ హిరమండలం (ఉ 8 నుండి 11 వరకు) హిరమండలం ట్రావెలర్స్ బంగళా, పాలకొండ కాలేజీ (సా 3 నుండి 6 వరకు) పాలకొండ ట్రావెలర్స్‌బంగళా, (2 నియోజకవర్గములు), 26 వ పార్వతీపురం (ఉ 8 నుండి 11 వరకు) పార్వతీపురం ట్రావెలర్స్‌బంగళా, బొబ్బిలి (మూంబల్) (సా 4 నుండి 7 వరకు) బొబ్బిలి ట్రావెలర్స్ బంగళా, 30 వ పాలూరు కాలేజీ (ఉ 11 నుండి సా 5 వరకు) పాలూరు ట్రావెలర్స్ బంగళా, (2 నియోజకవర్గములు), 31 వ చీపురుపల్లి (ఉ 8 నుండి 11 వరకు) చీపురుపల్లి ట్రావెలర్స్ బంగళా

విశాఖపట్నం జిల్లా

31 వ కృష్ణంగారపుపేట (సా 4 నుండి 7 వరకు) కృష్ణంగారపుపేట ట్రావెలర్స్ బంగళా, 32 వ విశాఖపట్టణం రూరల్ (ఉ 11 నుండి సా 5 వరకు) విశాఖపట్టణం టౌన్ కార్పొరేషన్, విశాఖపట్టణం అర్బన్ (ఉ. 11 నుండి సా 5 వరకు) విశాఖపట్నం టౌన్ కార్పొరేషన్, 33 వ కాపుకొత్తపల్లి రూరల్ (ఉ 11 నుండి సా 5 వరకు) అనకాపల్లి ట్రావెలర్స్ బంగళా, అనకాపల్లి అర్బన్ (ఉ. 11 నుండి సా. 5 వరకు అనకాపల్లి ట్రావెలర్స్‌బంగళా

34 వ యలమంచిలి (ఉ 11 నుండి సా 5 వరకు) యలమంచిలి ట్రావెలర్స్ బంగళా. పాయకరాపేట, (ఉ గం 11 నుండి సా గం 5 వరకు) యలమంచిలి ట్రావెలర్స్‌బంగళా, 35 వ నర్సీపట్టణం (ఉ 11 నుండి సా 5 వరకు) నర్సీపట్టణం ట్రావెలర్స్‌బంగళా, (2 నియోజకవర్గములు), 36 వ పద్మాది (సా 4 నుండి 7 వరకు) పద్మాది కాంగ్రెసు ఆఫీసు, 39 వ చోడవరం (ఉ 11 నుండి సా 5 వరకు) చోడవరం ట్రావెలర్స్ బంగళా, (2 నియోజకవర్గములు)

తూర్పుగోదావరి జిల్లా

20 వ పెద్దాపురం (ఉ 8 నుండి మ 11 వరకు) పెద్దాపురం రెస్టుహౌస్ ఏలేశ్వరం, సా గం 4 నుండి 7 గం వరకు జగ్గంపేట రెస్టుహౌస్ 21 వ పామర్రు కోట (సా 2 నుండి 5 వరకు) పామర్రు కోట బసిరెడ్డి త్రం, 22 వ యండపూడు (ఉ 8 నుండి మ 11 వరకు) కాకినాడ మ్యూ॥ ట్రావెలర్స్ బంగళా, 23 వ పిఠాపురం (సా. 4 నుండి 7 వరకు) పిఠాపురం యూనియన్‌బోర్డురెస్టుహౌస్, 23వ తుని (ఉ 8 నుండి మ 11 వరకు) తుని రెస్టుహౌస్, 24 వ కాకినాడ (ఉ 11 నుండి సా 5 వరకు) డి గన్నవరం ట్రావెలర్స్ బంగళా, 24 అంబికాపురం (ఉ 11 నుండి సా 5 వరకు) డి గన్నవరం ట్రావెలర్స్ బంగళా, 25 వ కాకినాడపేట (ఉ 8 నుండి మ 11 వరకు) కాకినాడపేట ట్రావెలర్స్ బంగళా, 27 వ అమలాపురం (ఉ 11 నుండి సా. 5 వరకు) అమలాపురం రెస్టుహౌస్, పిలింగు పోలవరం (ఉ. 11 నుండి సా. 5 వరకు) అమలాపురం రెస్టుహౌస్, 28 వ కాపుచంద్రపురం (ఉ 11 నుండి సా. 5 వరకు) కాపుచంద్రపురం రెస్టుహౌస్, నుండేపేట, ఉ 11 నుండి సా 5 వరకు కాపుచంద్రపురం రెస్టుహౌస్, 29 వ రాజమండ్రి (అర్బన్) (ఉ. 11 నుండి సా 5 వరకు) రాజమండ్రి మ్యు ట్రావెలర్స్ బంగళా, కడియం, (ఉ. 11 నుండి సా 5 వరకు) రాజమండ్రి మ్యు ట్రావెలర్స్ బంగళా, 37 వ ధర్మవరం సా 3 నుండి 6 వరకు) ధర్మవరం రెస్టుహౌస్.

పశ్చిమ గోదావరి జిల్లా

27 వ పోలవరం (సా 3 నుండి 6 వరకు) పంగారెడ్డిగూడెం ట్రావెలర్స్‌బంగళా, 28 వ కొవ్వూరు (ఉ 11 నుండి సా. 5 వరకు) కొవ్వూరు ట్రావెలర్స్‌బంగళా, నిడదవోలు (ఉ 11 నుండి సా 5 వరకు) కొవ్వూరు ట్రావెలర్స్ బంగళా, 29 వ తణుకు (ఉ 11 నుండి సా 5 వరకు) తణుకు ట్రావెలర్స్ బంగళా, ఆకివీడు (ఉ. 11 నుండి సా. 5 వరకు) తణుకు ట్రావెలర్స్ బంగళా, 37 వ ఏలూరు (ఉ 11 నుండి సా. 5 వరకు ఏలూరు ట్రావెలర్స్ బంగళా, చెందుర్రు (ఉ 11 నుండి సా 5 వరకు) ఏలూరు ట్రావెలర్స్ బంగళా, 38 వ చింతలపూడి (ఉ 8 నుండి 11 వరకు) ధర్మాజీగూడెం లోకల్ బోర్డు పత్రికి, 27 వ తాడేపల్లిగూడెం (ఉ. 11 నుండి సా 5 వరకు) తాడేపల్లిగూడెం ట్రావెలర్స్ బంగళా, పెంటపాడు (ఉ. 11 నుండి సా 5 వరకు) తాడేపల్లిగూడెం ట్రావెలర్స్‌బంగళా, 38 వ నిడదవోలు (ఉ 8 నుండి 11 వరకు) నిడదవోలు ట్రావెలర్స్ బంగళా, 39 వ ఆచంట (సా. 4 నుండి 7 వరకు) పాలకొల్లు ట్రావెలర్స్ బంగళా

తూర్పు కృష్ణాజిల్లా

29 గుడివాడ తూర్పు (ఉ గం 11 నుండి సా గం 5 వరకు) గుడివాడ ట్రావెలర్స్ బంగళా, గుడివాడ పడమర (ఉ గం 11 నుండి సా. గం. 5 వరకు) గుడివాడ ట్రావెలర్స్ బంగళా, 31 వ (ఉ. గం 8 నుండి 11 వరకు) పెడన ట్రావెలర్స్ బంగళా, 31 వ బందరు (సా 4 నుండి 7 వరకు) బందరు ట్రావెలర్స్ బంగళా, 32 వ అవనిగడ్డ (ఉ. 11 నుండి 5 వరకు) పల్లపట్లి ట్రావెలర్స్‌బంగళా, 33 వ పల్లపట్లి (ఉ 11 నుండి 5 వరకు)పల్లపట్లి ట్రావెలర్స్ బంగళా

పశ్చిమ కృష్ణాజిల్లా

36 వ విజయవాడపట్టణము (ఉ. 8 నుండి 11 వరకు) విజయవాడ ట్రావెలర్స్ బంగళా, గన్నవరము (సా. 3 నుండి 6 వరకు) గన్నవరం ట్రావెలర్స్ బంగళా. 34 వ నూజివీడు (ఉ 8 నుండి 11 వరకు) నూజివీడు ట్రావెలర్స్ బంగళా, తిరువూరు (సా. 3 నుండి 6 వరకు) తిరువూరు ట్రావెలర్స్‌బంగళా, 35 వ నందిగామ (సా 3 నుండి 5 వరకు) నందిగామ ట్రావెలర్స్ బంగళా.

నెల్లూరు జిల్లా

30 వ కొవ్వూరు తూర్పు (ఉ 11 నుండి సా. 5 వరకు) కొవ్వూరు రెస్టుహౌస్, కావలి పడమర (ఉ 9 నుండి సా. 5 వరకు) కొవ్వూరు రెస్టుహౌస్ 31 వ కెలూరు (ఉ 11 నుండి సా 5 వరకు) నెల్లూరు ట్రావెలర్స్ బంగళా ముత్తుకూరు (ఉ 11 నుండి సా 5 వరకు) నెల్లూరుట్రావెలర్స్‌బంగళా, 33 వ కూడూరు (ఉ. 8 నుండి మ. 11 వరకు) కూడూరు ట్రావెలర్స్ బంగళా, రాపూరు(సా 4 నుండి 7 వరకు) పొదలకూరు ట్రావెలర్స్ బంగళా, 38 వ వెంకటగిరి(మ. 1 నుండి సా 4 వరకు) వెంకటగిరి రెస్టుహౌస్, 30 వ దర్శి (ఉ 8 నుండి మ 11 వరకు) దర్శి ట్రావెలర్స్‌బంగళా 30 వ కొండపి (సా 4 నుండి, సా 7 వరకు) కొండపి ట్రావెలర్స్ బంగళా. 31 వ కందుకూరు ఉత్తరం (ఉ 11 నుండి సా 5 వరకు) కందుకూరు ట్రావెలర్స్ బంగళా, కందుకూరు దక్షిణం (ఉ 11 సా 5 వరకు) కందుకూరు ట్రావెలర్స్ బంగళా, 32 వ కావలి (ఉ 8 నుండి మ. 11 వరకు) కావలి (ట్రావెలర్స్ బంగళా, ఉదయగిరి (సా 4 నుండి సా 7 వరకు) ఉదయగిరి ట్రావెలర్స్ బంగళా

చిత్తూరు జిల్లా

24 వ చంద్రగిరి (ఉ. 8 నుండి 11 వరకు) తిరుపతి దేవస్థానంసత్రం, 24 వ పీలేరు (సా. 4 నుండి 7 వరకు) పీలేరు ట్రావెలర్స్ బంగళా, 25 వ మదనపల్లి (ఉ 8 నుండి 11 వరకు) మదనపల్లి ట్రావెలర్స్ బంగళా, పలమనేరు (సా 4 నుండి 7 వరకు) పలమనేరు ట్రావెలర్స్ బంగళా, 27 వ చిత్తూరు (ఉ 8 నుండి 11 వరకు) చిత్తూరు ట్రావెలర్స్ బంగళా, 24 తిరుత్తని (ఉ 9 నుండి 12 వరకు) తిరుత్తని ట్రావెలర్స్ బంగళా, 24 వ పల్లిపట్టు (సా. 4 నుండి 7 వరకు) ఎలిపట్టు పబ్లిక్ చావడి, 26 వ పుత్తూరు (ఉ. 11 నుండి 5 వరకు) పుత్తూరు ట్రావెలర్స్ బంగళా, పూడి (ఉ 11 నుండి సా. 5 వరకు) పుత్తూరు ట్రావెలర్స్ బంగళా.

కడప జిల్లా

20 వ రాయచోటి (ఉ 8 నుండి ఉ. 11 వరకు) రాయచోటి నేతాజీకత్తి, కడప (సా 4 నుండి సా 7 వరకు) కడప ట్రావెలర్స్ బంగళా, 21 వ పులివెందుల (ఉ 8 నుండి మ 11 వరకు) పులివె

క్రీడారంగం

క్రికెటు ఆట

మద్రాసు గవర్నరుజట్టు ఓటమి

మద్రాసు, జనవరి 15 కామన్వెల్తు జట్టు కు, మద్రాసు గవర్నరుజట్టు చేపాక్‌లో జరుగుతున్న క్రికెట్ ఆట ఆఖరిరోజున 'టీ' సమయానికి ముందుగానే మద్రాసు గవర్నరు జట్టు రెండవ ఇన్నింగ్సు సమాప్తమైనది గవర్నరు జట్టు రెండవ ఇన్నింగ్సులో మొత్తం 292 పరుగులుచేసి, అవుటు అయిరి ఈ పోటీలో గెలుచుటకు కామన్వెల్తు జట్టు నేటి ఆట ముగిసేలోగా 75 పరుగులు చేయవలసి ఉన్నది

మద్రాసు గవర్నరుజట్టులో రంగాచారి అవుటుకాలేదు. రంగాచారి 16 పరుగులు చేసెను కామన్వెల్తు బౌలర్లలో పాకిల్టన్ 6, నట్‌క్లిఫ్ 1, రామదీన్ 3 వికెట్లు తీసుకొనిరి

కామన్వెల్తు జట్టు రెండవ ఇన్నింగ్సు ప్రారంభించి 'టీ' సమయానికి 86 పరుగులు చేసిరి గిండ్లెట్ 10, ఎమ్మెట్ 26 పరుగులతో ఇంకా బాటింగు చేస్తున్నారు.

కామన్వెల్తు జట్టు టీ సమయానంతరం ఆట ప్రారంభించిన 20 నిమిషాలకు మరి 39 పరుగులుచేసి మద్రాసు గవర్నరు జట్టును ఓడించిరి కామన్వెల్తు జట్టులో ఎవరూ అవుటుకాలేదు.

మొన్న ఉదయం మద్రాసు గవర్నరు జట్టుకు, కామన్వెల్తు జట్టుకు ఇక్కడ ప్రారంభమైన క్రికెటు ఆటలో కామన్వెల్తుజట్టు మొన్నటిరోజంతా బాటింగుచేసి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి 8 వికెట్లు నష్టమునకు 319 పరుగులు చేసిరి గిండ్లెట్ 75, ఫిమ్‌లాన్ 42, ఎమ్మెట్ 15, ఇక్లా 62, గ్రీవ్స్ 8, ఏమ్సు 69, పరుగులుచేసి అవుటయ్యారి నట్‌క్లిఫ్ 29 పరుగులతో అవుటుకాకుండా ఉండెను మద్రాసు గవర్నరు జట్టులో ఆడుతున్న పారంగపాణి 4, కన్నయరామ్ 3, గోపీనాథ్ ఒకటి వికెట్లు తీసుకొనిరి నిన్న కామన్వెల్తు మొన్న సాయంకాలం స్కోరుసరి అనగా 319 పరుగులకే తమ ఇన్నింగ్సు పూర్తిఅయినట్లు ప్రకటించిరి అప్పుడు గవర్నరు జట్టు బాటింగుచేయుట మారంభించి మొత్తం 3 గంటల నిలలో అందరు అవుటయి 101 పరుగులు చేసిరి బి సి అల్వా 47 పరుగులతో అవుటుకాకుండా ఉండెను. కామన్వెల్తు బౌలర్లు కామగానే బాలు వేసినప్పటికీ, గవర్నరు జట్టులోనివారు బాటింగుచేయుటలో పిరికితనం చూపించిరి లేకపోయినచో స్కోరు యింకా ఎక్కువవచ్చిఉండేది. ఆతర్వాత గవర్నరు జట్టు రెండవసారి బాటింగుచేయుట మారంభించి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి 2 వికెట్ల నష్టమునకు 189 పరుగులు చేసిరి ఈ జట్టు ఇన్నింగ్సు ప్రారంభించే బాట్సుమన్ అయిన గిరీష్ ఒక పరుగు కూడా చెయ్యకుండానే అవుటయ్యెను ఇతడు మొదటి ఇన్నింగ్సులో ఒక్కపరుగు మాత్రము చేసెను అతర్వాత చక్రవర్తి 27 పరుగులుచేసి అవుటయ్యెను ఈ రెండు వికెట్లుకూడ పాకిల్టన్ తీసుకొనెను. అనంతరం కన్నన్, పి డి గోపీనాథ్ బాటింగు చేయుట మారంభించి స్కోరును 189 పరుగులకు తీసుకొనివెళ్లిరి ఈ యిద్దరు స్కోరునకు 102 పరుగులు కలిపిరి కన్నన్ 78 పరుగులతోను, గోపీనాథ్ 88 పరుగులతోను అవుటుకాకుండా ఉన్నారు గవర్నరు జట్టు మొదటి ఇన్నింగ్సులో పాకిల్టన్ 4, నట్‌క్లిఫ్ 2, డోవ్ 2, రామధిన్ 2 వికెట్లు తీసుకొనిరి.

ఇంటర్‌యూనివర్సిటీ క్రికెటు గెలుపు

ఫైనల్: మైసూరు గెలుపు

హైదరాబాద్, జనవరి 15: మైసూరు జట్టుకు, ఢిల్లీ జట్టుకు ఇక్కడ జరుగుతున్న ఇంటర్ యూనివర్సిటీ క్రికెటు ఆలిండియా ఫైనల్ ఆటయందు మైసూరు మొదట బాటింగు చేయుటం ప్రారంభించి మొదటి ఇన్నింగ్సులో 495 పరుగులుచేసిరి ఎల్. టి ఆదిశేష్ 150 పరుగులుచేసి అవుటయ్యెను ఎం ఎస్. ఆనంతస్వామి 95 పరుగులతో అవుటుకాకుండా ఉండెను తర్వాత ఢిల్లీబాటింగు ప్రారంభించి మొదటి ఇన్నింగ్సులో మొత్తం 226 పరుగులుచేసిరి తిరిగి రెండవసారి బాటింగు చేయుటమారంభించి మొత్తం 212 పరుగులు చేసిరి దీనివల్ల మైసూరుకు ఇన్నింగ్సు గెలుపు లభించెను

హోల్కారు జట్టుగెలుపు

బేరాఘాట్, జనవరి 14 రంజీట్రాఫీ క్రికెటు టూర్నమెంటునందు నిన్న హోల్కారు జట్టు, ఉత్తరప్రదేశ్ జట్టును మొదటి ఇన్నింగ్సు ఆధిక్యంవల్ల ఓడించెను హోల్కారు మొదటి ఇన్నింగ్సులో 248, ఉత్తరప్రదేశ్ 90 పరుగులు చేసినవి

నరసాపురంలో అగ్నిప్రమాదం

నరసాపురం, జనవరి 13 నేడు మిట్టమధ్యాహ్నము పడిబజారులో అగ్నిప్రమాదము సంభవించి రేవు మీరాసాహెబుగారి కళ్ళాపి, ఒక కిట్టెల అడితి, మోటారుకార్లషెడ్డు, ఒకయిల్లు పూర్తిగా కాలిపోయినవి దాదాపు రు 2 లక్షల ఆస్తి నష్టమైనట్లు అంచనా చేసిరి రెండుబస్సులు, ఒక 'వాన్' పూర్తిగా కాలిపోయినవి ప్రాణనష్టము జరుగలేదు పాలకొల్లు అగ్నిమాపకదళము వారి కృషిఫలితముగా సాయంకాలము 4 గంటలకు పరిస్థితి అదుపులోనికి వచ్చినది (స్వ వి)

ఇండియా ప్రభుత్వం ఖర్చు తగ్గింపు

రూ 373 లక్షల తగ్గింపుకు పథకం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఢిల్లీ, జనవరి 14: ఇండియా గవర్నమెంటు వేర్వేరు డిపార్టుమెంట్లలో ఖర్చును ఏవిధంగా తగ్గింపవలెనో నిర్ణయిస్తూ తయారు చేసిన పథకమును ఖజానామంత్రి వేర్వేరు శాఖల మంత్రులకు పరిశీలనార్థం అందజేసెను ఈ పథకము సమప్రమాణములో లేదని మొత్తంమీద ఆక్షేపింపబడుచున్నది విదేశాంగ వ్యవహారశాఖలో రూ 1 22 000 తగ్గించవలెనన్నారు కాని వార్తా సౌకర్యశాఖకు అనగా మంచి బాగుండగల తంతి తపాలా శాఖయందు రూ 109 లక్షల ఖర్చు తగ్గించవలెనన్నారు

అమెరికా ప్రభుత్వము యంత్ర శాస్త్ర నిపుణులకు భారతదేశార్థికాభివృద్ధికై ప్రెసిడెంటు ట్రూమనుగారి బాల్టన అంశములోని వాగ్దానము ప్రకారం సప్లయి చేయ దలంచియున్నారు, బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యాల కూటాలు కొలంబోప్రణాళికప్రకారము భారతదేశమునకు ఆర్థికసహాయము, శాస్త్రనిపుణులు సప్లయి చేయబడునని సూచించబడెను ఇట్టి స్థితిలో వైమానికులను తర్ఫీదు చేయుట కొరకై ఇటీవల సెలకొల్పబడిన శిక్షణా కేంద్రమును మూసివేయవలెనన్నారు, భారతదేశమునకు విదేశాలలోని వ్యాపారమును వృద్ధిచేయుటకొరకై గత సంవత్సరము కమిటీలు ఏర్పాటు చేయబడెను. కాని, యీ వ్యయాకర్తన పథకమునుబట్టి 12 శాఖలలో ఉన్న భారతదర్శక ప్రతినిధులను (ట్రేడు కమిషనరులను) ఎత్తివేయవలెనన్నారు.

ఈ వ్యయాకర్తన పథకమును అమలుపరిస్తే వెరశి రూ 878 లక్షల ఖర్చు ఇండియా గవర్నమెంటుకు తగ్గును ఈ పథకము త్రిందరీతిగా నున్నది

సుప్రీంకోర్టు-రూ 98 వేలు,
విదేశాంగశాఖ-రూ 1 లక్ష 22 వేలు.
ఆరోగ్యశాఖ-రూ 1 లక్ష 86 వేల
మంత్రివర్గ కార్యదర్శుల కార్యాలయం 1 లక్ష 50 వేలు.
పబ్లికుపబ్లికేషన్లశాఖ-రూ 2 లక్షల 46 వేలు
రవాణాశాఖ-రూ 8 లక్షలు.
ఆహారశాఖ-రూ 8 లక్షల 75 వేలు.
సంస్థానాలశాఖ-రూ 4 లక్షల 29 వేలు
శాస్త్ర పరిశోధన-రూ 10 లక్షలు
వ్యాపారశాఖ-రూ 16 లక్షల 86 వేల
కార్మికశాఖ-రూ 18 లక్షల 8 వేలు
స్వదేశాంగశాఖ-రూ 25 లక్షల 12 వేలు
విద్యాశాఖ-రూ 80 లక్షలు
పారిశ్రామిక-రూ 88 లక్షలు.
వార్తా ప్రచురణ రేడియోశాఖ - రూ 48 లక్షలు
వ్యవసాయశాఖ రూ 59 లక్షల 89 వేలు
వార్తాసౌకర్య (తంతితపాలా శాఖ)- రూ 109 లక్షలు

పైచెప్పిన వేర్వేరు శాఖలలో చేయబడిన తగ్గింపులందు ముఖ్యమైన తగ్గింపులు కొన్ని ఏవనగా —

12 రాజ్యాలలోని ట్రేడు కమిషనర్లను తొలగించుట- రూ 14 లక్షలు.
ఇండియా గవర్నమెంటు వారి ఫీల్డు సెక్షను యెత్తివేయుట - రూ 15 లక్షలు
ఆలిండియా రేడియో స్టేషన్లు 4 మూసివేయుట-రూ. 16 లక్షలు
విమానాలకు ఉపయోగించెడి స్పిరిటు పన్ను మంజూరు రద్దు-రూ. 55 లక్షలు
అవసరమురైన విమానాశ్రయములను మూసివేయుట-రూ 15 లక్షలు.
సివిలు వైమానిక శిక్షణాకేంద్రం మూసివేయుట-రూ. 12 లక్షలు
వ్యవసాయశాఖ మంత్రికి చెందిన కార్యాలయములలోని ఖర్చును తగ్గించుట- రూ 80 లక్షలు
సంస్థానాలశాఖక్రింద ఉండే ప్రాంతీయ కమిషనర్లను రద్దుచేయుట-రూ 8 లక్షలు
వార్తాసౌకర్యశాఖక్రింద నున్న జబల్పూరు కర్మాగారం మూసివేయుట-రు 10 లక్షలు
కొత్త గ్రామములలో పోస్టాఫీసులను ఏర్పాటుచేయడం పని తగ్గించుట-రు. 86 లక్షలు
పోస్టుకార్డులను ముద్రించుట మానివేయుట రూ 80 లక్షలు

ఇవిగాక యింకా మరికొన్ని ఖర్చు తగ్గింపులు సూచింపబడెను. ఆవేవనగా ఉద్యోగుల ప్రయాణంబత్తెములు తగ్గిస్తే రూ 50 లక్షలు ఖర్చు తగ్గును అగంతుకపు జరూరు, ఖర్చులక్రింద రూ 1 కోటి 25 లక్షలు తగ్గును అప్పు ఖర్చు కొరకు తొలి మొదలైన వ్రాతపరికరముల ఖర్చులో రూ 70 లక్షలు తగ్గింపబడును మంత్రుల శాఖలను పునర్వర్గీకరణం చేయుటవల్ల రూ 46 లక్షలు తగ్గును. సిబ్బందీ తగ్గింపులలో యీ క్రింది తగ్గింపులు సూచింపబడెను జాయింటు సెక్రటరీలు ముగ్గురు, డిప్యూటీ సెక్రటరీలు 8 మంది, సహాయ కార్యదర్శులు 88 మంది, సూపరింటెండెంట్లు 94 మంది, అసిస్టెంట్లు 945 మంది, సుపరింటెండెంట్లు 763 మంది, ఆయా మంత్రులు యీ సంవత్సరం తమంత తామే సూచించిన ఖర్చు తగ్గింపుల మొత్తము రూ 67 లక్షలరకు లెక్కతేలును 1951-52 సంలో సూచించిన వ్యయాకర్తనము రూ 87 లక్షలు లెక్కతేలును ఈ తగ్గింపులన్నీ, పైచెప్పిన పద్ధతులక్రిందను అయ్యేడీది వరకే తగ్గింపువల్ల రూ 8 కోట్ల 60 లక్షలు, 1951-52 సంలో పొదుపు అగును

"నాకా వ్యాపారశాఖను వ్యాపారశాఖా మంత్రి అధికారంలోనుంచి తీసి పని రవాణా శాఖామంత్రి అధికారము క్రింద 1-2 51 తేదీ నుండి ఉంచబడును.

కామన్వెల్తు పంచసూత్ర ప్రణాళికకు సమితి రాజకీయ సంఘ ఆమోదం

పెకింగు ప్రభుత్వ సత్వర సమాధానానికై సమితి ప్రతినిధి వర్గాల నిరీక్షణ

లేక్‌సక్సెస్, జనవరి 13 దూరప్రాచ్య సమస్యల పరిష్కారానికి బ్రిటిషు కామన్వెల్తు తయారుచేసిన పంచసూత్ర ప్రణాళికను ఐక్యరాజ్యసమితి రాజకీయ సంఘం నేటి రాత్రి ఆమోదించినది ఈ ప్రణాళికకు అనుకూలంగా 50 ఓట్లు, ప్రతికూలంగా 7ఓట్లు వచ్చినవి ఒక దేశం ఓటింగులో పాల్గొనలేదు

సోవియెట్ కూటమిలోని ఆయిదు రాజ్యాలు, జాతీయవాద చైనా, ఎల్ సాల్వడార్ ప్రతికూలంగా ఓటుచేసినవి ఫిలిప్పీన్సు తాటస్థ్యం వహించినది

కొరియాలో యుద్ధ విరమణ జరగాలనీ, అనంతరం దూరప్రాచ్య సమస్యలు పరిష్కరించే నిమిత్తం అమెరికా, బ్రిటన్, సోవియెట్ యూనియన్, నవచైనాలు సమావేశం జరపాలనీ ఈ ప్రణాళిక ప్రతిపాదించుచున్నది

ఈ ప్రణాళికపై రాజకీయ సంఘంలో జరిగిన చర్చలలో ప్రసంగిస్తూ, "కమ్యూనిస్టు చైనాను సంతృప్తి పరచడానికి ఐక్యరాజ్యసమితి మరొక మ్యూనిక్ ఒడంబడిక వంటిది చేసుకొనడానికి ప్రయత్నిస్తున్న" దని ఫిలిప్పీన్సు ప్రతిధి జనరల్ కార్లాస్ పి రోములో నిందించెను

చైనా కమ్యూనిస్టులుకాని, ఉత్తర కొరియనులుకాని ఈ చర్చలలో పాల్గొనని కారణం చేత ప్రతికూలంగా ఓటు చేస్తున్నట్లు సోవియెట్, పోలిష్ ప్రతినిధులు ప్రకటించు జరగడానికి ముందు వివరించిరి కాందరు సభ్యులు ప్రతిపాదించిన సవరణతీర్మానాలపై తగు చర్యతీసుకొనకుండా ప్రణాళిక అంతటిపైనా ఒకేపర్యాయం ఓటింగుజరపడంలో అన్యాయమైన కొలంబియా ప్రతినిధి ఆర్సిలే నిరంకుశంగా ప్రవర్తించాడని ఈజిప్టు, లెబనాన్, ఎల్‌సాల్వడార్ ప్రతినిధులు అధిక్షేపించిరి

ఈ విధంగా ఓటింగు జరపడానికి రాజకీయసంఘం అంతకుముందే నిశ్చయించినదని అధ్యక్షుడు సూచించెను

"పంచసూత్ర ప్రణాళిక"ను కొరియా యుద్ధవిరమణ సంఘం తిరస్కరించినదా కెనడా విదేశాంగమంత్రి లెస్టర్ బి పియర్సన్ గురువారంనాడు రాజకీయసంఘంలో ప్రశ్న వేశెను

సమితి కార్యదర్శి ట్రిగ్వీలియే ఈ ప్రణాళికను వెంటనే కమ్యూనిస్టు చైనాకు పంపి, సాధ్యమైనంత త్వరలో సమాధానం తీయవలసినదిగా అధ్యర్థిస్తానని అధికార ప్రతినిధి ఒకరు చెప్పిరి

సమాధానానికై నిరీక్షణ

లేక్‌సక్సెస్, జనవరి 14 రాజకీయసంఘ నిర్ణయానుసారం కమ్యూనిస్టు చైనాకు పంపిన "పంచసూత్ర ప్రణాళిక" ఈ పరిశీలనకు చైనా విదేశాంగమంత్రి చౌ ఎన్ లైకి చేరి వుంటుందని ఇక్కడివారు తలచుచున్నారు. పెకింగు ప్రభుత్వ సమాధానానికై ఐక్యరాజ్యసమితి ప్రతిధి వర్గాలవారు నిరీక్షించుచున్నారు.

పెకింగు ప్రభుత్వం ఈ ప్రణాళికను సంపూర్ణంగా ఆమోదించకపోయినప్పటికీ వెనకటి యుద్ధవిరమణ ప్రతిపాదనల సందర్భంలోవలె పూర్తిగా నిరాకరించదని ఇక్కడివారి అభిప్రాయం

సెనేటర్ టాఫ్ట్ తీవ్రవిమర్శ

వాషింగ్టన్, జనవరి 18 సమితి రాజకీయ సంఘం ఆమోదించిన కొత్త "పంచసూత్ర ప్రణాళిక" నవచైనాను సంతృప్తి పరచడానికి ఉద్దేశించబడినదని అమెరికన్ రిపబ్లికన్ పార్టీ నాయకుడు సెనేటర్ రాబర్ట్‌టాఫ్టు నేడు విమర్శించెను

ఇట్టి ప్రణాళికను అంగీకరించడంకన్న కొరియానుండి అమెరికా సయిన్యాలను ఉపసంహరించడం మేలని తన అభిప్రాయమైనట్లు ఆయన వివరించెను

సెనేటర్ టాఫ్టు లోగడ చైనాజాతీయవాదులకు తోడ్పడాలని వాదించెను

వాషింగన్ పోస్ట్ విమర్శ

వాషింగ్టన్ జనవరి14 "మార్షల్ స్టాలిన్, మావ్ సేటుంగ్‌లతో సంప్రదింపులు జరపాలని కామన్వెల్తు ప్రధానులు చేసిన ప్రతిపాదనలో తుంటరితనం ఇమిడివున్నది ఇప్పుడు విదేశసమస్యల మీదనూ పనిపాడిస్తున్న వర్గాలతో తమకు సంబంధం లేదన్నట్లుగా ఈ ప్రతిపాదన చేయటంలో, కామన్వెల్తు ప్రధానులు ఒక విధమైన తటస్థభావం కనపఱ్చేలు చేస్తున్నారు అంతర్జాతీయ విధానాన్ని నిర్ణయించవలసిన ఇతరసంస్థలు ఉండగా, వాటినికాదని వొప్పి ప్రత్యేక ప్రకటన చేయటంలో నే ఆ తుంటరితనం యిమిడివున్నది" అని వాషింగ్టన్ పోస్టు పత్రిక నేడు విమర్శించినది

"ఈ ప్రతిపాదన ద్వారా కామన్వెల్తు ప్రధానులు యేమి సాధించదలచుకున్నారో తెలియకుండా ఉన్నది" అనికూడ ఆ పత్రిక వ్రాసినది

దూరప్రాచ్యసమస్యపై బాలసు అగ్రరాజ్యాల సమావేశాన్ని జరపాలని రాజకీయ సంఘం ఇచ్చిన్నున్న సమయంలో, అన్ని విభేదాల మీదనూ అగ్రరాజ్యాల సమావేశం జరపాలన్న ఆలోచన జరుగుతున్న సమయంలో కామన్వెల్తు ప్రధానుల ప్రతిపాదన వెలువడ్డది.

ఆంధ్రవిశ్వవిద్యాలయ బి.ఇ, ఎం.బి.బి.ఎస్. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు జనవరి 12: ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రారుగారు 1950 డిసెంబరులో జరిగిన బి ఇ, ఎం. బి బి ఎస్, పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి పాక్షిక జాబితాను ప్రకటించియున్నారు

ఇంజనీరింగ్-మొదటి పరీక్షలో 1 వ భాగము (కొత్త నిబంధనల ననుసరించి)

మేథమాటిక్స్ 1 వ భాగంలో:—1 3 4 5 20 25 33 36 37 41
మేథమాటిక్స్ 2 వ భాగంలో:—5 12 14 15 18 19 20 39
ఫిజిక్సులో:—10 11 16 22 24 30 31
కెమిస్ట్రీలో:—1 2 4 14 31 36
అప్లయిడ్ మెకానిక్స్ 1 వ భాగంలో: 16 మాత్రం
సివిల్ ఇంజనీరింగ్ 1 వ భాగంలో:— 2 27
మెకానికల్ సివిల్ ఇంజనీరింగ్ కాలంలో మొదటి భాగములో:—2 3 27 30 31
ప్రాక్టికల్ కామెంట్రీలో:—1 2 8 9 10 11 12 16 17 20 21 22 23 24 26 28 31 38 40
డ్రాయింగ్‌లో:—1 2 17 35 41
మెషిన్ డ్రాయింగ్‌లో:—1 2
సర్వేయింగ్‌లో —1 2 6 9 12 13 16 30
వర్క్‌షాపులో:—1 2 10 12 13 16 28 32 36 38 39

ఇంజనీరింగ్-మొదటి పరీక్షలోని రెండవభాగము (పాతనిబంధనల ననుసరించి)

రెండవ తరగతి: 44 మాత్రమ

బి ఇ పరీక్ష 1 వ భాగము (కొత్త నిబంధనల ననుసరించి)

సివిల్ శాఖ

46 50 52 53 54
మేథమాటిక్స్‌లో —48 57 59 62
స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ మరియు తియరీ ఆఫ్ స్ట్రక్చర్సు పరీక్షలో — 47 మాత్రమ
హైడ్రాలిక్స్‌లో:— 47 48 49 50 58 59 61 63 64
జియాలజీలో 1 వ భాగంలో:—47 48 49
సివిల్ఇంజనీరింగ్ 1 వభాగంలో: 47 48 49 62
సివిల్ ఇంజనీరింగ్ 2 వ భాగంలో 47 48 49
సర్వేయింగ్ 1 వ భాగంలో — 47 48 49
డిజైన్ డ్రాయింగ్ 1 వ భాగంలో:— 47 48 49 60
ఎస్టిమేటింగ్ క్వాంటిటీ సర్వేయింగ్, స్పెసిఫికేషన్సులో:— 47 48 49

మెకానికల్ శాఖ

పరీక్ష పరిశమలు త్వరలో ప్రకటింపబడగలవు

ఎలక్ట్రికల్ శాఖ

మేథమాటిక్స్‌లో:— 76 78
స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ తియరీ ఆఫ్ స్ట్రక్చర్సులో:— 76 77 79
హైడ్రాలిక్స్ 1 వ భాగంలో:— 76 77 79
మెకానికల్ టెక్నాలజీ 1 వ భాగంలో:— 77 81 82 83
ఇంజనీరింగ్ ఎంట్రాన్సెస్‌లో:— 77 మాత్రమ
ఎలక్ట్రిక్ ఎనర్జీ కాన్స్ట్రక్షన్, తియరీ 1 వ భాగంలో:— 76 77
ఎలక్ట్రికల్ మెషిన్ డిజైన్ డ్రాయింగ్ 1 వ భాగంలో:— 76 77 82
వర్క్‌షాప్‌లో — 76 77
ఇన్‌డస్ట్రియల్ ఎకనామిక్స్, ఎడ్మినిస్ట్రేషన్‌లో 76 77

బి ఇ—1 వ భాగం (పాత నిబంధనల ననుసరించి)

ఎలక్ట్రికల్ శాఖ

ఏ గ్రూపులో:— 84 మాత్రమ

బి ఇ—II వ భాగం (పాత నిబంధనల ననుసరించి)

మెకానికల్ శాఖ

రెండవ తరగతిలో:— 85 మాత్రమ

ఫైనల్ ఎం. బి బి. ఎస్. డిగ్రీ పరీక్ష

1 వ భాగం

264 265 266 268 269 270 273 274 275 277 279 285 286 287 288

రెండవ భాగం

రెండవ తరగతి: 275 286 287 289 290 291 292 296 297 299 300 ,301 307 308 310 311 312 314 315 318 319 321 322 324 325 326 328 330 331
పాథాలజీలో:—276 278 282 284
ఫార్మకాలజీలో:—267 272 280 281
మెడిసిన్‌లో:—279 281 282 284 298 305 309 317 329
సర్జరీలో:—279 281 282 284 294 298 303 304 305 306 309 317
ఆబ్‌స్టెట్రిక్స్, గైనకాలజీలో —282 294 302 304

పరీక్షల కార్యక్రమం మార్పురద్దుకు అధికారుల వాగ్దానం

తెనాలి, జనవరి 15 ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షల కార్యక్రమంలో లోగడ ప్రకటితమైన మార్పులను పునర్విమర్శించదమని విద్యార్థి ప్రతినిధులు రిజిస్ట్రారు, వైస్ ఛాన్సిలర్ గార్లను కోరగా, వారు ఆ మార్పులను రద్దు చేయగలమని వాగ్దానము చేసినట్లు కె ఉమామహేశ్వర రావు గారు ప్రకటించినారు

సంఘం ఇచ్చిస్తున్న సమయంలో, అన్ని విభేదాల మీదనూ అగ్రరాజ్య సమావేశం జరపాలన్న ఆలోచన జరుగుతున్న సమయంలో కామన్వెల్తు ప్రధానుల ప్రతిపాదన వెలువడ్డది.

ప్రాతిపదిక విద్యావ్యాప్తి ముఖ్యకర్తవ్యం

కేంద్ర విద్యాసలహాసంఘ సమావేశము

తిరువనంతపురం, జనవరి 13: విద్యావిషయిక కేంద్ర సలహాసంఘసమావేశము 18 వ వార్షిక సమావేశము నేడు తిరువనంతపురములో జరిగెను కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాదుగారు సభాధ్యక్షతి వహించవలసి యుండిరి కాని, వారు సభకు హాజరుకాలేనందువలన బొంబాయి ముఖ్యమంత్రి బి జి ఖేరుగారు సభాధ్యక్షతి వహించిరి

ఈ సభ తాలూకు వేర్వేరు కమిటీలు సభ వ్యవహారములకు సంబంధించిన 21 అంశములను నిన్న చర్చించెను సర్వసభ్య సమావేశము నేడు ముగిసెను

బి జి ఖేరుగారు తమ అధ్యక్షోపన్యాసములో యీ క్రింది విషయములను చెప్పిరి

తిరువాన్కూరు సంస్థానము విద్యావ్యాప్తిలో చాలా అగ్రస్థానమును గడించింది పురుషులలో నైతేనేమి స్త్రీలలో నైతేనేమి యీ సంస్థానములోని విద్యావ్యాప్తి చాలా గణుతింపదగియున్నది ఇటువంటి సంస్థానములో యీ సభ సమావేశమగుట ప్రశస్తమైన విషయము. ఈ ప్రాంతము అరటితోటలతోను కొబ్బరితోటలతోను చాలా కన్నులపండువుగా నున్నది ఇటి ప్రజల ఆచారములలోను ప్రత్యేక ధర్మశాస్త్రములలోను యీ సంస్థానము విశిష్ట స్థానమును వహించుచున్నది

దేశీయమైన జాతీయ విద్యావిధానము నొకటి మనము పెంపొందించవలసియున్నది విద్యాధికులలో ఏర్పడుచున్న విద్యావ్యాపారత్వమునుగూర్చి యీ కేంద్ర విద్యామండలి శ్రద్ధగా ఆలోచించవలసి యున్నది. ప్రాతిపదిక విద్య స్వయంపోషకమైన విద్యా విధానముగా నుండునట్లు చేయవలెను ప్రాతిపదిక విద్య ఆత్మగౌరవాన్వితమనియు దానివలన కలిగెడి లాభి ప్రయోజనములు అనేకము కలవనియు ఆ విద్యా విధానమునకు ప్రతికూలురైన వారికి వచ్చిపెట్టవలెను మనము నీళ్లు నమలుచున్నాము ఈ ప్రాతిపదిక విద్యావిధానము ప్రభుత్వ ద్రవ్య సహాయము లేకుండానే స్వయంపోషక స్వయంనిర్వాహముగా నుండవలెనని గాంధీ మహాత్ముడు నొక్కి వక్కాణించెను

ఈ కేంద్ర విద్యావిషయిక సలహామండలి తాలూకు మూడు స్థాయిసంఘములును సమావేశమై అనేక ముఖ్య విషయములను చర్చించెను

ప్రాతిపదిక విద్య విషయములో జేశము నందు జరిగిన అభివృద్ధి తృప్తికరముగా లేదనియు, యీ విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వము న్నూ రాష్ట్ర ప్రభుత్వములున్నూ రొక్కువ ద్రవ్యమును ప్రత్యేకించవలెననియు యీ కేంద్ర సలహా మండలి తీర్మానించెను అంతేగాక, యీప్రాతిపదిక విద్యను స్వయంపోషకముగా నొనర్చు విషయమై ఇండియా గవర్నమెంటు పరిశీలించవలెనియు, యీ విద్యాభివృద్ధికి ప్రస్తుతము ఏర్పడియున్న ఆర్థిక ప్రతిబంధకమును తొలగించు విషయమై పరిశీలించవలెననియు సూచింపబడెను

పాంఘిక విద్యకు సలయు పాఠ్యగ్రంథములను తయారుచేయు విషయమై కొన్ని మూలసూత్రములను నిర్వచించుటకును టీచర్లను తర్ఫీదుకు చేయుటకు కూడా కొన్ని పద్ధతులను నిర్వచించుటకును ఒక కమిటీని ఏర్పాటుచేయవలెనని యీసలహామండలి సూచించెను బీహారులోను తదితర ప్రాంతములలో నుగల గ్రామీణ కళాశాలలు ఏరీతిగా పని చేయుచున్నవో పరిశీలించి ఒక నివేదికను సమర్పించు నిమిత్తమై మరొక కమిటీని ఏర్పాటు చేయవలెనని సూచింపబడెను

ఆయా భాషా శాస్త్ర గ్రంథములందు అంతర్జాతీయ ప్రచార ప్రమాణముగల పదజాలము మన దేశ భాషలలో వ్రాయబడు శాస్త్ర పాఠ్య గ్రంథములందుకూడా ప్రయోగించవలెనని యీ కేంద్ర సలహామండలి తీర్మానించెను.

గాంధిమహాత్ముని జీవితకృషిని సూర్చిన పరిశోధనను ప్రోత్సహించి గాంధీ బోధనల సారస్వతము మనవిరివిగా విద్యాశాలలందు బోధింపజేయవలెను.

సెకండరీ విద్యావిధానమును సంస్కరించు విషయమై ఒక కమిటీని యింకా ఏర్పాటు చేయక ఇండియా గవర్నమెంటు ఆలస్యము చేయుచున్నందుకు ఈ కేంద్ర విద్యామండలి విశేషముగా ఆతురత చెందుచున్నదని తీర్మానింపబడెను యీ సెకండరీ విద్యా విధాన సంస్కరణ విషయమై ఆయా రాష్ట్ర ప్రభుత్వము లన్నియు తోడ్పడవలసినదని యీ కేంద్రవిద్యాసలహా మండలి తిరిగి కోరుచున్నది సెకండరీ విద్యా విధానమును సంస్కరించుటవల్లనే ప్రయిమరీ పాఠశాలలకు కావలసిన శ్రద్ధతత్పరత ఉపాధ్యాయులు సుశిక్షితులైనవారు లభించగలరు ఈ సెకండరీ విద్యా సంస్కరణ కమిటీవారు సెకండరీ స్కూళ్ళలో ఇంగ్లీషును, హిందీని చేర్చు విషయమును గూర్చియు, సెకండరీ స్కూళ్లలో విద్య ఎన్ని సంవత్సరములు ఉండవలెనో ఆ విషయమును గూర్చియు పరిశీలించవలెను.

దేశములోని యావజన సంఘోన్నతమును ఏకముఖముగా కట్టుదిట్టము చేయుట అవసరమనికూడా తీర్మానింపబడెను

తిరుచి, జనవరి 14 తిరుచిరాపల్లి సెంట్రల్ జైలులోని ఒక ఖైదీ యివాళ ఉదయం జైలులో తోటలో పనిచేస్తూచేస్తూ పేలులాగో పరారీ చిత్తగించాడు. వానికోసం పోలీసులు వెతుకులాడుతున్నారు.

చరిత్రాత్మకమైన జనకపూర్ నేపాలీ కాంగ్రెస్‌వాదుల వశం

సంస్థానంలో కాంగ్రెస్ నాయకుడు రెజ్మీ ప్రవేశం

పాట్నా, జనవరి 18 రాజ్ఘర్ జనకపురి దుహితయు, శ్రీ రాముని భార్యయునగు సీతాదేవి జన్మస్థానం జనకపూరు, అత్యంత చరిత్రాత్మకమగు పట్టణము గురువారమునాడు రక్తపాతము లేకుండా నేపాలీ కాంగ్రెసు వాలంటీర్లు వశమయ్యెనని నేపాలీ కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడగు శ్రీ రుద్రప్రసాద్ గిరిగారివద్ద నుండి యిచ్చటికి వర్తమానము వచ్చినది ఈ జనక్‌పూరు దర్భంగా జిల్లాయందలి పరిహద్దు పట్టణము జయనగరుకు వాయవ్య దిక్కున 18 మైళ్ళ దూరమునున్నది. జయనగర్ - జనక్‌పూరు రైల్వేలో ఒక రైలుమీద 200 మంది నేపాలీ కాంగ్రెసు వాలంటీర్లు వెళ్ళి ప్రతిఘటన లేకుండా పట్టణము మన వశపరచుకొనిరని వార్త తెలిసెను జనక్‌పూరులో ప్రతిసంవత్సరము సీతా వివాహ మహోత్సవములు జరుగును జనక్‌పూరులోను, తిత్తిరిపర ప్రాంతములలోను పరిస్థితులు అల్లకల్లోలముగా నుండుటచేత అచ్చటికి వెళ్లవలదని యాత్రికులను ఒకమాసంక్రిందట బీహారు ప్రభుత్వమువారు హెచ్చరించి యుండిరి డిసెంబరు 13 తేదీన జరిగిన ఈ ఉత్సవములకు వేలుపలినుండి బహుజాగ్రత్తగా నుండివచ్చి యుండిరి

భారతప్రజలకు 'రెజ్మీ కృతజ్ఞత

కాఠ్మాండ్, జనవరి 14 పది సంవత్సరముల ప్రవాసానంతరము నేపాల్ జాతీయ కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ దిల్లీ రామన్ రెజ్మీగారు నేడు కాఠ్మాండ్‌నుండి యిచ్చటికి వచ్చిరి. శ్రీ రెజ్మీగారి బృందమునందలి హృషీకేశ్ షా, రామరాజ్ శర్మ మున్నగు పండ్రెండుగురు ఆయనతో పట్టణములోనికి ప్రవేశించిరి

శ్రీ రెజ్మీగారును, వారి బృందమును కాఠ్మాండ్‌వద్ద నేపాల్- భారతదేశ సరిహద్దు వంతెనదాటి రేలుపైగా ప్రజల జయధ్వానములు గావించుచుండ బీ

తెలుగు పుస్తకములు అమ్ముటకు ఏజంట్లు కావలెను

ఫొటోపరిశ్రమ రూ. 1-0 పోస్టులు సోకులు చేయు ఎదానము అద్దములు రసము వేయు పద్ధతి పుస్తకము 1-కి రూ 0 4-0 కమీషన్ 25% కావలసినవారు ఆర్డరుతో అర్డర్లు పంపవలెను వారిది స్టూడియోనా, ఆంబులెన్స N A

రొక్కంగా అప్పులు తీసుకొనండి

వడ్డీ పద్ధతిమీద మీరు అప్పులు తీసుకొనవచ్చును ఒక గవర్నమెంటు బాండు, ఇంపీరియల్ ఫారము రు 4/-లకు పంపబడును దానిని పూర్తిచేసి పంపిన వెంటనే మీకు డబ్బు చెల్లించును

RELIABLE CIRCULATION CO,
64, Post Bag No Calcutta 1.

టెండరు నోటీసు

జగ్గయ్యపేట పంచాయతీ బోర్డు

జగ్గయ్యపేట పంచాయతీ బోర్డు

మోటారు స్టాండులో ప్యాసింజరు షెడ్డును నిర్మించుటకు టెండర్లు పిలువబడుచున్నవి వీనిదరు టెండర్లు తే—1—1951 తేదీ మధ్యాహ్నము 4 గంటలవరకు యీ దిగువ పంతకములచేసిన వారిచే స్వీకరించబడును వీనిదరు పనియొక్క అంచనా మేరకు విలువ రు 7,900/-లు. టెండరు ఫారములు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసువారి వొందవచ్చును

(సం) యం. పురుషోత్తంరావు,
11-1-1951 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

టెండరు

ఇండియా గవర్నమెంటు, డైరెక్టరేట్ ఆఫ్ లాండ్సు, హైరింగు అండ్ డిస్పోజలు సర్వీసు, డిప్యూటి డైరెక్టర్ ఆఫీసు, లాండ్సు హైరింగ్సు అండ్ డిస్పోజలు సర్వీసు, హెడ్ క్వార్టర్సు సదరన్ కమాండ్, పూనా

మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్సు ఆస్తులను కొనుటకు బిడ్డింగులు పత్రగొట్టుట, పొదుగులు తీసుకొనిపోవుట, ధూములను యథాప్రకారములో వుంచుట) అనగా, (1) విశాఖపట్టణము డిస్ట్రిక్టులో విశాఖపట్టణము ఎయిర్ ఫీల్డువద్దవున్న వివిధరకముల బిడ్డింగులు, ముండ్ల తీగ ఫెన్సు, హ్యాంగర్ పైకాలములు, రోడ్లు, డ్రెయినులు వగైరా. (2) కొచ్చిన్, బిల్డింగ్ బిలండ్, ఆర్డినెన్స ట్రాన్సిట్ డిపోవద్ద వున్న పెద్దస్టోరేజ్ షెడ్ పాతులు పెడ్లు (వర్క్ షాపులు, నివాసములు, గోడౌనులు వగైరాలకు పనికి వచ్చునవి) వీనిదరు టెండరులు పెంకుల బిడ్డింగులు, ఫెన్సింగ్ వగైరా, నిర్ణీత ఫారములలో విడివిడిగా లంప్సం సీలు టెండర్లు (Separate Lump Sum sealed Tenders) కోరబడుచున్నవి.

టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేది 1951-వ సం॥ ఫిబ్రవరి 1-వ తేది ఉదయము 11 గంటలు.

పూనాలో హెడ్ క్వార్టర్సు సదరన్ కమాండ్, లాండ్సు హైరింగ్సు అండ్ డిస్పోజల్సు సర్వీసు, డిప్యూటి డైరెక్టరు గారికే టెండర్లు తీసుకొనబడి తెరవబడును

మిగతా వివరములకు అమ్మకము షరతులకు, టెండరు ఫారములకు మద్రాసు, ఫోర్టుసెంట్ జార్జిలో బాక్ నం IV లో లాండ్సు హైరింగ్సు అండ్ డిస్పోజల్సు సర్వీసు, ఏరియా లాండ్సు హైరింగ్సు అండ్ డిస్పోజల్సు ఆఫీసరుకు గాని, పూనాలో హెడ్ క్వార్టర్సు సదరన్ కమాండ్ లాండ్సు హైరింగ్సు అండ్ డిస్పోజల్సు సర్వీసు, డిప్యూటి డైరెక్టరుకు గాని వ్రాసికొనవలెను

ప్రకటించినది:

డిప్యూటి డైరెక్టరు,
ఎల్ హెచ్. అండ్ డి సర్వీసు,
హెడ్ క్వార్టర్సు ఎస్. సి పూనా.



మ్యూటెక్స్ క్లాక్ కంపెనీ, కలకత్తా-13
వర్సెస్ దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు;
ఎక్సెల్సియర్ వాచ్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి 3

మదనకామేశ్వర తైలం

ఇది మేహములు నిక్కాక నిస్సత్తువ తుల్ల శుక్లము, అతిమూత్రము, మొదలగువాటిని అంతించి మంచి బలమును వీర్యవృద్ధిత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 రోజుల దాలను 20 తులముల డబ్బీ రు 2 పోస్టేజి ప్రత్యేకము

వి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసదనం, పెరిదేవి, (నెల్లూరుజిల్లా)

'బాతుల పెంపకములో ప్రభుత్వశ్రద్ధ అవసరం'

ఏలూరు పశువైద్యుల సభలో సూచనలు

ఏలూరు, జనవరి 11 ఈజిల్లా అసిస్టెంటు వెటర్నరీ సర్జన్ల సమావేశము శ్రీ కాశీశ్వరరావుగారి అధ్యక్షతన ఈ 8, 9 లలో జరిగినది

ఈ తాలూకాలో విరివిగా కొనసాగుచున్న బాతుల పెంపకమును అభివృద్ధిపరచు మార్గముల నన్వేషింప సభికులు తీర్మానించిరి

సభకు హాజరైన మద్రాసు డైరీ డెవలెప్‌మెంట్ ఆఫీసరు శ్రీ పెమీనన్ గారు పాల ఉత్పత్తి విషయములో పశుసంవర్ధకశాఖవారి కృషిని వివరించిరి కడప, ఉత్తర సర్కారు జిల్లాలలోని దున్నపోతులలోని లక్షణములు కలయికవలన ఏర్పడిగల గేదెల ముర్రాజాతి గేదెలకంటె ఎక్కువ మొత్తము లలో పాల నీయగలవనిరి అధ్యక్షుడు మనుషులందుగా పశుగ్రాస సమస్య పరిష్కృతి మైనగాని పశు సంపదభివృద్ధి నిలుపబడక పోవచ్చునని

డా॥ వి ఎల్ నారాయణగారు తాము బాతుల పెంపకము విషయములో జరిపిన పరిశోధనల వివరములు తెలుపుకూ, ఈ తాలూకాలో కి లక్షల బాతులు పెంచబడుచున్నట్లు, వాటివలన పొలునరి రకోట్ల రుపాయలు ఎరువుతో లభ్యమగుచున్నట్లు తెలిపిరి కోళ్ల పెంపకముకంటె బాతుల పెంపకము లాభదాయకమనియు, ఈ పరిశ్రమ విషయములో ప్రభుత్వము హెచ్చుశ్రద్ధ తీసుకొనవలె నని యు అనిరి డా॥జి భాగీరథం, వి వి కృష్ణమూర్తి, ఆర్ నారాయణరెడ్డి, ఎం. ఎ సుబ్బారాయుడు, ఎం. పరబ్రహ్మశాస్త్రి, ఎన్ సుబ్బారావుగార్లు ప్రసంగించిరి

ప్రతి జిల్లాలోనూ వెటర్నరీ అంబులెన్సు కార్లు ఏర్పాటుచేయుమనీ, ప్రచారమునకై సంచార పశువారమును ఏర్పరచుమనీ ప్రభుత్వమును కోరిరి. (స్వ వి.)

ఆంధ్రసారస్వత పరిషత్సభలు

వచ్చేనెల పలవాటి సీమలోని కీడుపుకార్ల గ్రామములో 35 వ ఆంధ్ర సారస్వత పరిషత్ వార్షికసభ, తదనుబంధముగా నేటేటా జరుగు ఆంధ్ర సంగీతపరిషత్ వార్షికసభ, నాటక కళాభిమానులసభ, వైదిక ధర్మ పరిషత్తు జరుపుటకు ఆహ్వానసంఘ మేర్పాటైనది ఈ సందర్భములో ఆంధ్ర సారస్వత పరిషత్కార్యదర్శి శ్రీ కోన వెంకటరాయశర్మగారు "దుర్గాధిపతులు" అను గ్రంథము కృతి యొసంగెదరు ఈ సందర్భమునకే చిన్నదిగా పారిశ్రామిక మహాసభ ప్రదర్శనము జరుగును.

ఏలూరు మునిసిపల్ సంఘ సమావేశం

బడ్జెట్ నిరాకరణ

ఏలూరు, జనవరి 12 ఏలూరు పురపాలక సంఘం యీ మధ్యాహ్నం శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారి అధ్యక్షతన ప్రత్యేకంగా సమావేశమై, 1950-51 రివైజ్డ్ బడ్జెట్ అంచనాలను, 1951-52 బడ్జెట్ అంచనాలను నిరాకరించుచూ తీర్మానించెను

ఏలూరు పురపాలక సంఘసభ్యుల సంఖ్య 31 లోనూ 28 గురు కాంగ్రెస్ వారు. కౌన్సిల్ సమావేశ ప్రారంభంలో ఏలూరు మునిసిపల్ కాంగ్రెసు సంఘమువారు పురపాలకసంఘంలోని కాంగ్రెసుపార్టీ రద్దుచేయబడినదని, సభ్యులు తమ యిష్టవచ్చినట్లు ఓటుచేసుకోవచ్చునని కాంగ్రెసు పార్టీ సభ్యులకు నోటీసులు అందచేశారు.

సమావేశం ప్రారంభంకాగానే జనరల్ అకౌంట్సు రివైజ్డ్ బడ్జెట్ అంచనాలను, 51-52 బడ్జెట్ అంచనాలను శ్రీ కోటిపుట్టయ్యగారు చర్చకు ప్రతిపాదించారు ఈ రెండు బడ్జెట్ అంచనాలను నిరాకరించవలసిందిగా కాంగ్రెసు సభ్యులైన భోమ్మా సత్యనారాయణగారు సూచించారు. కనిగళ్ల జనార్దన గుప్తగారు యీ సూచనను బలపర్చారు ఈ సూచనను ఓటింగుకు పెట్టగా 14 గురు అనుకూలంగానూ, 13 గురు వ్యతిరేకంగానూ ఓటు చేశారు బడ్జెట్ అంచనాలు రెండున్నూ నిరాకరింపబడినవి అధ్యక్షుడు శీర్ల బ్రహ్మయ్యగారు పురపాలక సంఘం రద్దయిపోయే పరిస్థితి రాగలదని హెచ్చరించినా ఫలితం లేకపోయింది

ప గోదావరి వర్తకమండలి కార్యవర్గం

ఏలూరు, జనవరి 11 ఈరోజు మధ్యాహ్నం జరిగిన పశ్చిమ గోదావరి ఆస్పాసియేషన్ ఆఫ్ చాంబర్సు సాధారణ సమావేశంలో ఈక్రిందివారు చేంబరు కార్యవర్గముగా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడిరి -

అధ్యక్షులు శ్రీ కట్టా సుబ్బారావుగారు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు కంగుల వెంకటరాధాకృష్ణారావుగారు, సింహాద్రి కృష్ణారావుగారు, కార్యదర్శి శ్రీ మండా జగన్నాథరావుగారు, సహాయ కార్యదర్శి శ్రీ మూలే వెంకటనారాయణగారు, కోశాధికారి శ్రీ మడుపలి వీరరాఘవులు వీరిలో మొదటి ఇద్దరూ, గత 6 సంవత్సరములుండి ఆపదవులలో యుండి తిరిగి 3 వ సారి ఎన్నుకొనబడిరి మిగిలిన యిద్దరూ గత 3 సంవత్సరములనుండి పైపదవులలో యుండి, రెండవ సారి తిరిగి ఎన్నుకొనబడిరి (స్వ వి)

'జోనల్' పద్ధతి రైతులకు అరిష్ట దాయకము

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సభ్యుల అభిప్రాయము

విజయవాడ, జనవరి 12 పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి కలపాల సూర్యప్రకాశరావుగారు ఈ క్రింది ప్రకటన గావించిరి

ఈసంవత్సరం పంట విపరీతముగా పండినదన్న ఒకవాటి వదంతిని ఆధారముగా చేసుకొని ధాన్య సేకరణాధికారులు ఎకరమునకు 20 బస్తాల పంటను అంచనా వేసి, రైతులు ఒప్పుకొంద వలసిన ధాన్యపు మొత్తమును నిర్ధేశించిరి పంటలు చేతికి వచ్చునరికి వారి ఎకరమునకు 16 బస్తాలైనను పండలేదు. ఈ విధముగా తప్పిపోయిన అంచనాలవల్ల రైతులు బాధలకు గురియగుచున్నారు ఇది కాక, 'జోనల్' పద్ధతివల్ల రైతులు తమ తమ పంటల క్రయమునకు నిర్దేశితులైన మిల్లుయజమానుల యిష్టాయిష్టములకు లొంగి యుండవలసిన పరిస్థితి ఏర్పడినది ఇది కోరదగినదైన విషయ మైకంగువ ప్రభుత్వము ఈ పద్ధతిని వెంటనే రద్దు చేయవలెను

ఈ జిల్లా రైతుకాంగ్రెసు సభ్యులు మొన్న మండవల్లి వెంకటరత్నంగారి అధ్యక్షతన సమావేశమై, ధాన్యపు అంచనాలలో జరిగిన పొరపాట్లను సవరించమనియు, 'జోనల్' పద్ధతి విరమించమనియు ప్రభుత్వమును కోరిరి ఇందు విషయమై ప్రభుత్వముతో చర్చలు జరుపుటకు మండవ వెంకటరత్నం, మరపిల్ల చిట్టి, కూకల వీరరాఘవయ్య, వెలంకి సీతారామయ్య, కె వి ఎస్. ప్రసాదగార్లతో ఒక ఉపసంఘమును ఏర్పాటుచేసిరి.

గన్నవరంలో అలూరి వెంకటకృష్ణారావు, విజయవాడలో కూసం వెంకటరెడ్డి, తిరువూరులో మహమ్మద్ నూరుల్లా, నందిగామలో బండి తిరుపతయ్య, నూజివీడులో పలగాని గోపాలస్వామిగారిని తాలూకా కాంగ్రెసు సంఘములను స్థాపించమని కోరిరి.

కృష్ణాజిల్లాలో వరిపంట పరిస్థితి

నిరుటికన్న ఎక్కువపండలేదు

విజయవాడ జనవరి 12 కృష్ణాజిల్లాలో ఈ ఏట వరిపంటస్థితి క్రింద చేటకంటె ఏమంత మిన్నగా లేదనిపించుచున్నది క్రిందటిఏడు గాలివానవల్ల బందరు, గుడివాడ తాలూకాల్లో కొంతభాగం కైకలూరు తాలూకాలో పాడైపడినది. పంటతగ్గినది. ఈ యేడు కొన్నికొన్నిచోట్ల బాగాపండినా, చిరు పొట్టపట్టే చిత్తడినేల ప్రాంతంలో బాగ లేకపోవటంవల్ల అనేకచోట్ల తాలు చేసుకపోయింది అదనుకు వానరాక ఒక పాలు ఊచకంటే విడువనేలేదు. వ్యవసాయశాఖవారు ఇచ్చిన రసాయనిక ఎరువులు పశ్చాలలో అందనిమాట అందరికీ తెలుసు అది అట్లాఉంచి, ఈ ఎరువులు చాలాభాగం దారితప్పినవనే చెప్పవచ్చు— అందుబాటులోఉన్న చెరకుతోటలకు ఎరువులు నుల్లిందపడ్డాయి పైగా రసాయనిక ఎరువులు భూమిపై వాటికర ఔషధాలుగా పనిచేసి భూసారాన్ని "పాగుగుబోసి పాలుతాగినట్లు" పైకితోడేసి ఒకటి రెండేళ్లలో భూమిని చౌడుమయం చేస్తయ్యని పలువురు రైతులు అనుమానిస్తున్నారు అనుమానిస్తున్నారు ప్రచారం అట్టే జరిగినట్లు కన్పించదు ఒక ఏడు రసాయనిక దెరువులు వాడితే ప్రతిఏడూ వాడాల్సి వస్తుందని, ప్రతిఏడూ ఆ ఎరువులు అందుతయ్యని నమ్ముతుంటే మోసపడాల్సి వస్తుందని, కొందరు రైతులు చెప్పుచున్నారు.

చెరువుల క్రింద మాగాణి

ఎరువులమాట అటుంచి, ఈఏడు చెరువుల క్రింద మాగాణి సాగుచేసేవారు-ముఖ్యంగా నూజివీడు, నందిగామ తాలూకాలు మైలవరం ఫీర్కాల్లో-చాలా నష్టపడిరి ఈచోట్ల పంట ఎండుకు పోయినది

కొబట్టి క్రిందటి ఏటికంటె ఈఏడు జిల్లాలో ఎక్కువపంట పండిందని అని వీలు లేదు. కాని ప్రభుత్వోద్యోగులు వేసిన పంట అంచనాలు జాస్తిగా ఉన్నయ్యి పంట బాగా పండిందని, ఎరువులకూడా పంచాము అని ఎక్కువ ధాన్యాన్ని "సేకరణకు" ఇవ్వమని ఉద్యోగులు కోరవచ్చు—క్రిందటి ఏడులాగానే రెండుమూడుసార్లు "సేకరణ" సాగించవచ్చు—అని రైతులు ఆందోళన పడుచున్నారు. (స్వ వి)

కీ॥ శే॥ శిష్టా పూర్ణయ్యశాస్త్రిగారు

విజయవాడ, జనవరి 12 మొన్నరాత్రి శిష్టా పూర్ణయ్యశాస్త్రిగారు (68) పరమపదించారని తెల్పటానికి విచారిస్తున్నాము పూర్ణయ్యశాస్త్రిగారు జీవితమంతా హరికథలు చెప్పటంలో, గిరిగోవింద పారాయణలో గడిపారు బాగా పాట్యం చేసేవారు.

కీ॥ శే॥ శ్రీమతి జ్ఞానప్రసూనాంబ దేవి

చెన్నపట్నం, జనవరి 13 కీ॥ శే॥ కాళహస్తి రాజావారి ధర్మపత్ని శ్రీమతి రావు జ్ఞానప్రసూనాంబదేవి గారు మద్రాసులో ఒక నర్సింగ్ హోమునందు జనవరి 11 వ తేదీ సాయం 4 గంటలకు కోలది రోజుల నుండి జబ్బుగానుండి చనిపోయిరి

పశ్చిమగోదావరిలో శ్రీ గోపాలరెడ్డి పర్యటన

నర్సాపురం, ఏలూరు పట్టణాలకు ఆగమనం

నర్సాపురం, జనవరి 10 ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు, అల్లూరి సత్యనారాయణరాజు, అమ్మనరాజా గార్లతో ఇద్దటికి నేడు వచ్చిరి

స్థానిక కౌన్సిలాఫ్ క్లబ్‌లో డా॥ పి సుబ్రహ్మణ్యం గారుమంత్రిగారికి స్వాగత పత్రము సమర్పించిరి హయాంకాలము మంత్రిగారు 'శారదా థియేటర్స్'కు ప్రారంభోత్సవము గావించిరి సభకు జిల్లాకలెక్టరు గ్రీన్ గారు అధ్యక్షత వహించిరి స్థానిక సబార్డినేట్ జడ్జి వి నాగేశ్వరరావుగారు పినిమా ప్రదర్శనయంత్రమును ఆరంభించిరి

స్థానికసంస్థలు మంత్రిగారికి, సత్యనారాయణరాజు, అమ్మనరాజాగార్లకు స్వాగతపత్రములు సమర్పించినవి థియేటరులో సత్యనారాయణరాజు గారు మంత్రిగారి చిత్రపటమును, మంత్రిగారు అఫీషియల్ క్లబ్‌లో పెట్రోలా పటమును ఆవిష్కరించిరి స్థానికకళాశాలలో ఏర్పాటైన సభ్యత్వసభలో అమ్మనరాజాగారు ఆటపోటీలలో గెలిచినవారికి బహుమతులు పంచిపెటిరి

ఏలూరులో

ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు నరసాపురమునుంచి నూజివీడు వచ్చి ఈ 11 వ ఇద్దటికి వచ్చిరి స్థానికి ఆర్ రెడ్డి కళాశాల భవన నిర్మాణమును పర్యవేక్షించిరి కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు దామరాజు వెంకట్రావుపంతులు, డి శివసుబ్రహ్మణ్యం, ఉమ్మా సత్యనారాయణమూర్తి, పొలిశెట్టి గోవిందరావు, మూగంటి సీతారామదాసు, శీర్ల బ్రహ్మయ్యగార్లు మంత్రిగారికి స్వాగత మిచ్చిరి

కళాశాలభవనము పైఅంతస్తులో నూతన భవనము భాగములో ఆరంభించవచ్చునని ప్రిన్సిపాల్ శివసుబ్రహ్మణ్యంగారు తెలిపిరి దామరాజు వెంకట్రావుగారు మంత్రిగారికి ఒక నివేదికను సమర్పించుచూ కళాశాలభవనమున్న స్థలము పాలకవర్గముపారి పేరిట త్వరలో మార్పించి గ్రాంటుపొందు అవకాశము కల్పింప మంత్రిగారిని కోరిరి గోపాలరెడ్డిగారు భవనవిర్మాణము చురుకుగా జరుగుచున్నందులకు హర్షము వెలిబుచ్చి, వారు కోరిన విషయములో తగుశ్రద్ధ తీసుకొనగలమనిరి

బరంపురంలో వి. వి గిరిగారికి సన్మానము

బరంపురం, జనవరి 9 నిన్న స్థానిక కళాశాల విద్యార్థులసభలో వి వి గిరిగారు ప్రసంగించుచూ ఆసియాదేశముల సంపూర్ణ స్వాతంత్ర్యమే ప్రపంచశాంతికి మూలకందమను భావమును ప్రకటించిరి సభకు పూర్వ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ. వి పాత్రోగారు అధ్యక్షత వహించిరి.

స్థానిక ఆంధ్రవిజ్ఞాన మిత్రమండలివారు నిన్న వేరొకసభ జరిపి, గిరిగారికి సన్మాన పత్రము సమర్పించిరి. గిరిగారు మండలి కృషిని శ్లాఘించిరి

నాగార్జున కొండలో ఇక్ష్వాకరాజ వర్ధంతి

వచ్చేనెల గుంటూరుజిల్లా పాలగుట్ల కొండ దగ్గర ఇక్ష్వాకరాజ వర్ధంతి జరుపుటకు గురజాల అడ్వొకేట్ శ్రీ దిడు గోపాలకృష్ణమూర్తి అధ్యక్షుడుగాను, పలనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బొజ్జా ఆదినారాయణ, శ్రీ పెనుమాళ్ అనుకేశ్వరరావుగారలు కార్యదర్శులుగాను ఒక సమ్మాన సంఘం యేర్పాటైనట్లు వెనుమాళ్. అనుకేశ్వరరావుగారు తెలుపుచున్నారు ఈసందర్భములో కోనవెంకటరాయశర్మగారు తాము రచించిన 'గుంటూరు సీమ ప్రతిభా' అను గ్రంథమును శ్రీ చెన్నకేశవస్వామి వారికి కృతి యిచ్చెదరు

పెంటపాడు నియోజకవర్గానికి నామినేషన్లు దాఖలు

తాడేపల్లిగూడెం, జనవరి 10: పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు సభ్యత్వమునకు పెంటపాడు ఫీర్కానుంచి జరుగనున్న ఉపయెన్నికకు శ్రీయుతులు పసల సూర్యచంద్రరావు, కొత్తపల్లి రంగారావుగార్లు నామినేషనులు దాఖలు చేసియున్నారు

ఎలక్షన్ ఆఫీసరు వి. రాధాకృష్ణమ్మయ్యాయుడుగారు నామినేషనులు పరిశీలించి, సక్రమంగా యున్నవని ప్రకటించిరి.

జిల్లాకాంగ్రెసు కొత్తపల్లి రంగారావుగారిని తాలూకా కాంగ్రెసు కొందరు సభ్యులు పసల సూర్యచంద్రరావుగారిని నిర్ణయించినట్లు "ఆంధ్రపత్రిక" పాఠకులకు విదితమే

తప్పుడుతూకం రాళ్లు కలిగి ఉన్నందున 50 రూ జరిమానా

జగ్గయ్యపేట, జనవరి 10 శేలమర్రి వాస్తవ్యుడు వకీరుకంటి ముత్తయ్యపద్ద తూనికరాళ్లు తక్కువతూకం వున్నందున స్థానిక మేజిస్ట్రీటు కోర్టులో పోలీసువారు కేసు పెట్టగా, రు 50/- జరిమానా విధించినారు

మొవ్వ-వెంట్రప్రగడ పంచాయితీ ఎన్నికల రద్దు

మొవ్వ-వెంట్రప్రగడ పంచాయితీలలో 10-8-50 వ జరిగిన ఎలక్షనులను రద్దుపరిస్తూ జిల్లా ఎలక్షన్ ట్రిబ్యూనల్ తీర్పునిచ్చినట్లు తెలియుచున్నది (స్వ వి)

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహక వర్గ సమావేశము బందరులో ఈ 18 జరుగును.

మద్రాసు ట్రాంవే కంపెని

చెన్నపట్నం, జనవరి 12 మద్రాసుట్రాములను ట్రాంవేకంపెనీ ఆస్తిని మద్రాసు ప్రభుత్వము కొను విషయమున కంపెనీ ఉద్యోగులు మంత్రులు గోపాలరెడ్డి, చంద్రమౌళి, భక్తవత్సలంగారలు చర్చలు జరిపిరి 110 ట్రాములు 26 మైళ్ల ట్రాములైన ట్రాంలు, కంపెనీ భవనములు మొత్తం రూ 50 లక్షలు, స్టోన్సు ధరలిపి 5 దఫాలుగా ఇవ్వవచ్చునని కంపెనీవారు కోరిరి మార్చి 31 లోపల సమాధానం ఇవ్వవలెనని కంపెనీవారు కోరగా ప్రభుత్వము వారు ఆలోచించెదమనిరి ప్రతి 21 ఏండ్లకు లైసెన్సు పునరుద్ధరించు పంపర్థమున ఈకంపెనీని కొనుటకుకాక్కొర్పొరేషనుకు ఉన్నది 1956లో ఆపంపత్సరము రాగలదని ఆ లోపల ప్రభుత్వం కొనగలదేమో తెలుసుకొనుటకు కంపెనీ ఉద్యోగులు ఈసూచనను ప్రభుత్వమునకు చేసిరి

ధవళేశ్వరం ఆనకట్టపై వాహనములు

చెన్నపట్నం, జనవరి 13: ధవళేశ్వరం వద్ద ఆనకట్ట మీంచి వాహనములు వెళ్లుటకు ప్రస్తుతము పనులు చేయు రేట్లకే ప్రభుత్వం వారు ఖాయపరచిరి

హోటల్ యజమానికి పరిహారం

చెన్నపట్నం, జనవరి 12 మెంబుగూడ దగ్గిర ఒక హోటలపై కమ్యూనిస్టుల దౌర్జన్యప్రదర్శనం జరిగిన ఫలానికి కె అనందా అను హోటల్ యజమానికి రు 800/- ప్రభుత్వం వారు నష్ట పరిహారమిచ్చిరి

కలకత్తా ప్రయాణీకులకు సౌకర్యం

చెన్నపట్నం, జనవరి 11: కలకత్తాకు సరాసరిగా పోయే మూడవ తిరుగటి ప్రయాణీకుల సౌకర్యార్థం జనవరి 15 తేదీ నుండి వారి కొరకు ప్రత్యేకంగా మదరాసు-కలకత్తా మెయిలులో 3రి ప్రయాణీకుల స్థానముగల ఒక పెట్టె వేరే వేయబడునని పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు తెలుపుచున్నారు

టికెట్లులేని ప్రయాణీకులు

చెన్నపట్నం, జనవరి 11 జనవరి 9 వ తేదీని యం యస్. యం రైల్వే స్టేషను నందు బండ్లలోని ప్రయాణీకుల టికెట్లను తనిఖీ చేసిన మూలాన 155 మంది టికెట్లు లేక ప్రయాణం చేసిన సంగతి తెలిసెను అందులో 150 మందినుండి రూ 102 4-0 అదనపు చార్జీక్రింద వసూలు చేయబడెను మిగతా రు గురిని రైల్వే చట్టంక్రింద ప్రాసిక్యూషను చేయడమైనది

మిల్లులకు ప్రత్తి సప్లయి

చెన్నపట్నం, జనవరి 13: భారత పరిశ్రమల మంత్రి హరేకృష్ణ మహాతాబ్ గారు నిన్న కస్తూరీభవనంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రశ్నలకు సమాధానము చెప్పుచు విదేశాలనుంచి ప్రత్తి లభించినచో మూడు నెలలమీద పని జరుగగలదనియు, వానలులేనందున పరిశ్రమలకు విద్యుద్ధృక్తి తప్పించక ప్రస్తుతం గత్యంతరము లేదనియు చెప్పిరి. నిన్న రాత్రి మెయిలులో మహాతాబుగారు తెనాలి వెళ్లిరి మద్రాసు పరిశ్రమలమంత్రి పెరుమాళ్ స్వామిరెడ్డి, పరిశ్రమల డైరక్టరు ఎం టి రాజా ప్రభృతులు సెంట్రల్‌లో విడ్కోలు లొసంగిరి

ధాన్యం ఓడలరాక

చెన్నపట్నం, జనవరి 12 అమెరికానుండి మైలో తీసుకొనివచ్చిన నికోలాస్ కైరిస్ అనేస్టీమరు జనవరి 11 తేదీన మదరాసుకేవుకు వచ్చింది 8500 టన్నుల మైలో యిక్కడ దిగును. తతిమ్మా సరుకు కలకత్తాపోవును.

ఇంగ్లిస్తాన్ అనే యింకో స్టీమరు 1579 టన్నుల బార్లా బియ్యంతో యీ దినం మద్రాసు వచ్చింది దానిలో మద్రాసు కు 1508 టన్నులు, అవడి డిపోకు 76ట న్నులు దింపబడును.

కొత్త పబ్లిక్ టెలిఫోను

చెన్నపట్నం జనవరి 12 సైనప్పాయి కాపీధి నేత జేరోడు కలిసేచోట గంగరి మంటపమునందు జనవరి 1 వ తేదీ నుండి ఒక పబ్లిక్ టెలిఫోను పనిచేస్తున్నది.

మద్రాసు ప్రోగ్రెసివ్ యూనియన్ స్కూలు

చెన్నపట్నం, జనవరి 13 మదరాసు ప్రోగ్రెసివు యూనియన్ పక్షమునుండి శ్రీ పండారం రంగయ్య చెట్టిగారు కొలదిరోజులు జబ్బుగానుండి జనవరి 9 వ తేదీని మరణించియిరి వారి స్మారకార్థం మదరాసు ప్రోగ్రెసివు యూనియన్ హైస్కూలు నిన్న మూసివేయబడెను

గోదావరిడెల్టా ఇరిగేషన్ సలహా సంఘ అధ్యక్షుని ఎన్నిక

రాజోలు, జనవరి 11 గోదావరి కేంద్ర డెల్టా ఇరిగేషన్ సలహాసంఘఅధ్యక్షునిఎన్నిక నిన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి అధ్యక్షతన జరిగినది ఈ పదవికి రుద్రరాజు రామలింగరాజుగారు రెండవసారి ఏకగ్రీవముగా ఎన్నికైనారు ఆకుల శోగయ్యగారు ప్రతిపాదించిన రామలింగరాజుగారి అభ్యర్థిత్వమును గొల్లకోట నరసింహమూర్తిగారు బలపరిచిరి

రామలింగరాజుగారి అధ్యక్షతన జరిగిన సలహా సంఘ కార్యదర్శిపదవికి గొల్లకోట నరసింహమూర్తిగారు ఎన్నికైనారు (స్వ వి)

మద్రాసురాష్ట్ర కార్మిక పాఠశాలల ఉపాధ్యాయుల అరవ సమావేశం

జనవరి 21 వ తేదీన సైదాపేట ఉపాధ్యాయ కళాశాలలో మద్రాసుప్రభుత్వ సాంఘికసంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్, శ్రీ కింకరరావు అధ్యక్షతన జరుగును.

"ప్రతి ఆదివారం మా హాస్టల్లో మేము పాలుడ్రిన్ సేవిస్తాము."

రోజూ ఒక 'పాలుడ్రిన్' బిళ్ళచొప్పున 8 రోజులు సేవిస్తే సర్వసాధారణంగా మలేరియా తొలగిపోతుంది, వారానికి ఒక బిళ్ళచొప్పున సేవిస్తే తిరిగి మలేరియా పోకపోతే ఇది అసాధారణమే అని మాకు తెలుసును అయినా, మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడు వారానికి ఒక బిళ్ళను సేవించడాన్ని ఇష్టే మరిచిపోతుంటాము కనుక, మా హాస్టల్లో మేమందరం ప్రతి ఆదివారం ఉదయమూ ఒకొక్క బిళ్ళ చొప్పున సేవిస్తుంటాము"

రోజుకు ఒక 'పాలుడ్రిన్' బిళ్ళచొప్పున (భోజనానంతరం మంచినీటితో) 8 రోజులు సేవిస్తే, సాధారణంగా మలేరియా మాయమౌతుంది వారానికి ఒక బిళ్ళచొప్పున సేవిస్తే ఇదివరకు ఒకసారి జబ్బుపడినవారికి మళ్లీ మలేరియా పోకపోతే 'పాలుడ్రిన్'ను సేవించిన అనంతరం విశ్రమించుచు దానిని యువకులు, వృద్ధులు, గర్భిణీస్త్రీలు కూడా ప్రమాదం లేదనే సంపూర్ణవిశ్వాసంతో సేవించవచ్చు ఒక బిళ్ళ వెల 1 అణా మాత్రమే. 'పాలుడ్రిన్' 8 బిళ్ళచొప్పున గల ఒక స్ట్రిప్ 8 అణాలకు లభిస్తుంది.

పాలుడ్రిన్

మలేరియా నివారణకు అద్భుతౌషధం
శ్రేష్ఠతకు ICI చిహ్నం
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
కలకత్తా, బొంబాయి, మద్రాసు, కాన్పిక్, న్యూఢిల్లీ, కాన్పూర్

ICI 4 70



విమానాలు మంచి స్థితిలో ఉన్నవో లేవో జాగ్రత్తగా పరిశీలించేందుకు ఇంజనీర్లు 31 సంవత్సరాల సంశోధనానుభవం మూలంగా ఏర్పడిన బి.ఓ.ఏ.సి. అమోఘ సునిశ్చిత శిక్షణ పద్ధతులలో ప్రత్యేక శిక్షణ పొందివున్నారు.

బి.ఓ.ఏ.సి మీ విషయమై శ్రద్ధగా గమనిస్తుంది

FLY BY B·O·A·C

బి.ఓ.ఏ.సి. విమానాలద్వారా సంచరించండి

బ్రిటిష్ ఓవర్‌సీస్ ఏర్‌వేస్ కార్పొరేషన్.

166

AT LESS THAN HALF PRICE
ONLY FOR 3 WEEKS
GTD. 10 YEARS
POCKET WATCH
16" SIZE NON JEWEL Rs 12/-
18" SUPERIOR Rs 15/-
PARKER 51 MODEL Rs 6/-
" " SUPERIOR Rs 9/-
POSTAGE FREE ON ORDER FOR TWO
NO 107 SIZE 7
5 JEWELS CHROME - 65/- 30/-
" " ROLLED GOLD - 75/- 36/-
15 " CHROME - 85/- 40/-
" " ROLLED GOLD - 95/- 45/-
" SUPERIOR 100/- 48/-
NO. 108 SIZE-8
5 JEWEL NICKEL CASE 34/- 16/-
" SUPERIOR - 38/- 18/-
REDIUM SUPERIOR 44/- 21/-
15 JEWELS CHROME - 75/- 35/-
" " SUPERIOR - 85/- 40/-
SOLAR WATCH CO
POST BOX NO 6780 CALCUTTA 7

విజయ సింధూరము
రక్తహీనత
స్త్రీలహిస్టీరియా మొదలగు వ్యాధులను హరించును.
తులము రు 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
పిఠాపురం-ఏలూరు

మదరాసు రేసులు 1950-51

జనవరి మీటింగు
20-1-51 శనివారము "రేస్సు" కన్, "శివగంగ" కన్
26-1-51 శుక్రవారము "ఇండియన్ రిపబ్లిక్" కన్

బెంగాల్ నాగపూర్ రైల్వే.

ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77, 140 శెక్షనుక్రింద క్లెయిముల నోటీసు అందచేయుట

ప్రజలకు తెలియపరచున దేమనగా, పోయిన్టి గాని దెబ్బతిన్టి గాని జంతువులు, పశువుల విషయములో పరిహారమునకు గాని, ఇతరవాటికి గాని, కిద్దర్ పూరులోని బెంగాల్ నాగపూర్ రైల్వే, జనరల్ మేనేజరుకు పంపవలసిన క్లెయిముల నోటీసు కలకత్తాలోని నం 1, కాలేజ్ ఎస్క్వేరులో గల కిద్దర్ పూరులోని బి. ఎన్ రైల్వే క్లెయిముల అధికారికు పంపవలెను. ఓవర్ చార్జీల రీఫండు గురించిన క్లెయిముల నోటీసు మాత్రము కిద్దర్ పూరులోని బి. ఎన్ రైల్వే రీఫండ్సు అధికారికు పంపవలెను.

అరిథుగా అందజేసిన నోటీసు ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77, 140 శెక్షనుల క్రింద బి. ఎన్ రైల్వే అడ్మినిస్ట్రేటరుకు పంపబడిన నోటీసుగా యెంచబడును

జనరల్ మేనేజరు.

లండన్ ఇండియా క్లబ్బుకు నెహ్రూ పాదారంభోత్సవం

లండను, జనవరి 12 భారత ప్రధాని పండిట్ జవహర్‌లాలు నెహ్రూగారు బుధవారము బ్రిటిషు ప్రధానమంత్రి అట్లీగారి గ్రామనివాసమైన చెక్కర్సుపద్ద గడిపెదరు నేటిరాత్రిలండనులో డౌనింగువీధిలో బ్రిటిషు ప్రధానియొక్క మందిరములో కామనువెల్తు రాజ్యాల మంత్రులకు విందొసంగబడెను ఈ విందుకు పండిట్ నెహ్రూగారు హాజరైరి విందుకు హాజరగుటకు పూర్వము లండనులో స్ట్రాండుపద్ద ఇండియాక్లబ్బు మందిరమును తెరచిరి. అచట పండిట్ నెహ్రూగారు ఉపన్యసించిన వెంటనే తాము బసచేసిన హోటలుకువచ్చి, భారత దేశమునకు రేడియోలో తాము చెప్పదలచిన ప్రసంగమును క్రాయుట పూర్తిచేసిరి అంతకుముందు తాము బసచేసిన హోటలులో బ్రిటిషు సైనిక శాఖామంత్రి ఎమ్మాన్యుయేలు షిన్వెలు గారిని, బ్రిటిషు వలసరాజ్యాల కార్యదర్శి డగ్లెలు గారినిని విందు చేసిరి.

కామనువెల్తు రాజ్యాల ప్రధానుల పథకపటి దినములు నేడు పండిట్ నెహ్రూగారు ఒకగంట వ్యవధి కలుగజేసికొని ఇండియాక్లబ్బు భవనమును తెరచుటకు వచ్చిరి ఈ క్లబ్బు లండనులోని ఇండియా లీగుచే (భారతీయ సమితిచే) నెలకొల్పబడెను కాని యిప్పుడది ఇండియా లీగుతో నిమిత్తంలేకుండా స్వతంత్రతనొంది సర్వ హింసబడుచున్నది ఈ క్లబ్బు కొరకై లండనులో ఒక చరిత్ర ప్రసిద్ధమైన భవనము తీసికొనబడెను 250 ఎండ్ల క్రిందట నుండిన ఇంగాండు రాణి ఆనీకాలమునాటి భవనమిది మాంటుబాటెను పతి ఈ భవనమును మెచ్చుకొని ఇది ఒక "చిన్నమాణిక్యం"వంటి భవనం అన్నది ఈ భవనప్రారంభోత్సవానికి లండనులోని అన్నిరకములవారు హాజరైరి నెహ్రూగారు ఉపన్యసిస్తు యిట్లు చెప్పిరి:

పరస్పర స్నేహపాత్రత్వముగా పరూ పక్షము కాగోరెడివారి కేది ఇక్కడి భవనం కాని యిటువంటి రమ్యమైన పరూ పక్షి సౌకర్యమును అనుభవించుటకు వారు ప్రాప్తులేకుండుట చింతించుచున్నాను. ఈ క్లబ్బుకు గౌరవాధ్యక్షులుగా నున్న మాంటుబాటెను పతిని, లండనులో ఇండియా హైకమీషనరుగా నున్న వి. కృష్ణమీనను గారిని అభినందించుచున్నాను

మాంటుబాటెను పతి ఉపన్యసిస్తూ ఇట్లు చెప్పెను: ఇండియాకు, బ్రిటనకు మైత్రిని పెంపొందించుటకై యీ క్లబ్బు ఉద్దేశింపబడినది. కాని ఇండియాకు, బ్రిటనకు ఏర్పడియున్న మైత్రి చాలా దృఢంగా, అచంచలముగా నున్నది కనుక ఆ మైత్రిని పెంపొందించుటకు క్రియపడవలసిన అగత్యంలేదు యీ భవనం చక్కగా ముద్దుపడుతూఉంది. ఉభయ దేశాలకు పరస్పరమును పెంపొందించి ప్రపంచమునకు ప్రయోజనకారియై ఈ సుందరము విలసిల్లుగాక! అని కోరుచున్నాను

ఈ భవనము చాలా సుందరమైనది కొనదగినదిగా గోడలు మీద రంగులన్నియు పెచ్చులై శాలలుండగా ఇండియా హైకమీషనరు కృష్ణమీనను గారికే స్వయంగా ఆ పెచ్చులను గీకి వేసి భవనమును చాలా సుందరమైనదిగా చేయించిరి కృష్ణమీనను గారు యీ పథిలో ఉపన్యసిస్తు యిలాఅన్నారు:

భారతదేశ పురోభివృద్ధికిని, ఇంగ్లండు పురోభివృద్ధికిని ఉభయ దేశాలకు మధ్య ప్రశాంతి పరిస్థితులకును, స్నేహభావమును పరిఢిల్లుట అవసరమైన భారతీయులు ఇదివరకు అందోళన జరిపిన దినము లలో వాదించియుండిరి. కనుక యిప్పుడు ఉభయ దేశాల పురోభివృద్ధికి అట్టి స్నేహభావమును వినియోగించవలసిన సమయంవచ్చింది ఉభయ దేశాలకుమధ్య స్థిరమైనస్నేహము ఏర్పడినదనియు, అట్టి స్నేహమును 'పెంపొందించుటకై క్రియపడవలసిన అగత్య మిప్పుడు లేదనియు మాంటుబాటెను పతి అన్నది కాని యిప్పుడేర్పడియున్న స్నేహభావమును రూపొందించి కృషి చేయుచు నే యుండవలెను

ఈ పథకము బ్రిటిషు పార్లమెంటు పక్షపాత రహితమైన హారెన్సు గారు అధ్యక్షతన వహించిరి.

దలైలామా సలహాదార్లు

కాలింపాంగ్, జనవరి 18: మరికొంత మంది టిబెట్ ఉద్యోగులు, దలైలామా సలహాదార్లు, పర్తకులు, ఇంకా ఇతరులు యాటంగ్ చుంబితంగ్ కాలింపాంగ్ మొదలైన ప్రాంతాలకు జరిగిన రెండురోజుల లోపు చేరు నున్నారు

ఈవచ్చినవారిలో లూసా హైడ్రోఎలక్ట్రిక్ వ్యవస్థ చీఫ్ ఇంజనీరు పెట్ దైక్లాఫ్ ఒకరు. ఈయన పైట్ రమ్యన్ కుటుంబంతో సహా కాలింపాంగ్ చేరుకొన్నారు. ఈయన గారి మరో ప్రముఖుడు కూడా కాలింపాంగ్‌కు వచ్చారు ఆయన మంగోలియా యువరాజా దైకా కమ్యూనిస్టులమంగోలియా విముక్తి కార్యక్రమం అప్పుడు ఆయన అచ్చటలేరు టిబెట్టుకు తీర్థయాత్రకు వచ్చారు. ఇక ఇప్పుడు ఇండియాలో తీర్థయాత్రలు చేస్తారు.

ప్రావదా పత్రిక ప్రకటన

లండన్, జనవరి 12 రెండుగంటల అమెరికాకు, పశ్చిమ దేశాలకు విభేదాలు అధికమౌతున్నవని పోలియోట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రవదా నేడు ప్రకటించినది

ఈ విభేదాలవలన పీపుల్స్ రిపబ్లిక్ సమితిలో కూడా చీలికలు కలుగుతున్నవని ఆ పత్రిక వ్రాసినది.

పుస్తూన్లయెడల పాకిస్థాన్ వైఖరి

కామన్‌వెల్తు ప్రధానుల సభలో ఫిర్యాదు

న్యూఢిల్లీ, జనవరి 12 "పుస్తూన్‌స్థాన్‌లో పాకిస్థాను ప్రభుత్వము ప్రజాప్రభుత్వ పద్ధతులకు కేవలము విరుద్ధమైన పద్ధతుల నవలంబించుచున్నది మీరు మీ పలుకుబడిని ఉపయోగించి, పాకిస్థాను ప్రభుత్వము యిట్టి పద్ధతుల నవలంబించకుండా చేసి సుద్యమ శాంతి భద్రతలను, ప్రపంచ శాంతి భద్రతలను కాపాడవలెను" అని దక్షిణ పుస్తూన్‌స్థాన్ జాతీయ పథకాన్ కామన్‌వెల్తు ప్రధాన మంత్రుల సభకు తంతివార్త ద్వారా పంపినవి కాబూల్ రేడియో ప్రకటించినది "పాకిస్థాను యేర్పడినదాటనుండి పాకిస్థాను ప్రభుత్వము నిరంతరముగా పుస్తూన వాళ్ళులను, స్వాతంత్ర్యమును హరించుచున్నది ధీరులను పుస్తూన్ మహాజాయకులను నిర్బంధించియున్నది పుస్తూనకు అనర్థదాయకమగు పనులను, హేయమైన పనులను పాకిస్థాను చేయుచున్నది" అని దక్షిణ పుస్తూన్‌స్థాన్ జాతీయ సభవారు తమ తంతివార్తలో తెలిపిరి.

పాకిస్థాన్ ప్రభుత్వము పై ఫక్ టూనిస్థాన్ కేంద్రజాతీయ సభ సూడ కామన్ వెల్తు సభకు ఫిర్యాదు అందజేసినది. "మా స్వేచ్ఛకు, స్వాతంత్ర్యమునకు పాకిస్థాను భంగము కలిగించుచున్నది అత్యరక్షణము గావించుకొనవలసిన గ్రామముల పైనను, గ్రామప్రజలపైనకు పాకిస్థాను బాంబులు వేయుచున్నది పుస్తూనిస్థాన్ ప్రజలపై కక్షతనుగు ఆర్థిక దిగ్బంధ పథకము ను అమలుచేసియున్నది. పుస్తూన్లకు న్యాయము జరుగునట్టుచేసి ప్రపంచ శాంతిని రక్షించవలెనని ప్రార్థించుచున్నాము" అని ఫక్ టూనిస్థాన్ కేంద్రజాతీయ సంఘమువారు ఫిర్యాదు చేసిరి

ఫక్ టూనిస్థాన్ ఆజాద్ ప్రభుత్వ స్థాపన

కలకత్తా, జనవరి 11: కలాంచిస్థాన్‌లో చామన్ దగ్గరనున్న ట్యూబా గ్రామ ఇటీ ఫకీర్ సాయిబ్ అధ్యక్షతన తాత్కాలిక ఆజాద్ ఫక్ టూనిస్థాన్ ప్రభుత్వము స్థాపించబడినదని ఆజాద్ ఫక్ టూనిస్థాన్ ఉద్యమకారులు సలాం ముస్లుగ్, నిన్న యిప్పటికి వచ్చినవారు చెప్పిరి.

ఈ ప్రభుత్వ ప్రధాన కార్యస్థానములో ఒక 'జాతీయ-భి'ఖూద స్థాపింప బడినదని వారు చెప్పిరి. పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్ర ప్రభుత్వమువారు 12 కలుగుంది పశ్చాత్తలను నిర్బంధించియున్నారని వారు చెల్లడించిరి

ఈ ముస్లుగు ఫక్ టూనిస్థాన్ ఉద్యమకారులు అనధికార ఆఫ్‌గన్ పత్రికా కార్యాలయ వర్గమువారితో వచ్చిరి.

నేపాలు కమ్యూనిస్టు పార్టీ హెచ్చరిక

లక్నో, జనవరి 12: నేపాలీ కమ్యూనిస్టు పార్టీ నేపాలు ప్రజలను యీ క్రింది రీతిగా హెచ్చరిస్తూ ఒక ప్రకటన చేసెను:

నేపాలుకు మూడవ రాజ్యాంగ సంస్కరణల శాసనంకటై నేపాలుప్రధాని చేసిన ప్రకటన కేవలము ప్రజలను మోసగించుటకై పన్నిన పన్నినవలనంటిది. కనుక యీ కలలో ప్రజలు చిక్కుకొన గూడదని హెచ్చరించుచున్నాము. నేపాలీ కాంగ్రెసు యీ రాజీ పద్ధతికి సమ్మతించి ప్రజలకు ద్రోహము చేయుటకు సిద్ధముగా నున్నారు. అదిగాక నేపాలు కాంగ్రెసు నాయకులు తాము నేపాలులో పరిపరముగా ప్రాంతీయులందు కర్షకులను తిరుగుబాటు చేయుగలదనే భయముతో అటి కమ్యూనిస్టులను, కిసానులను, నేపాలులో శాంతిభంగకై కృషి చేయువారిని అరెస్టుచేసిరి నేపాలీ ప్రజల తమకు తోచిన విధంగా పోరాటము నింకను సాగింపవలెను కర్షక విప్లవము, ప్రజాస్వామ్యవిప్లవము ఇదియే మన కర్తవ్యములు. విదేశీ ధనిక వర్గములుండియు, సామ్రాజ్య వాదుల కీలుబొమ్మల మండియు, పాతకాలపు అధికారుల మండియు ప్రజలకు విరోధమగు కలుగ జేయవలెను, నేపాలులోను, వెలుపలను గల ప్రజాభ్యుదయ పక్షములు కలిసి నేపాలుల జెనెరాలిటీకు ఘంటును ప్రజాస్వాతంత్ర్య పక్షమును ఏర్పాటు చేసి పోరాటమును సాగింపవలెను.

మలయాలో రాజ్యాంగ సంస్కరణల సమస్య

సింగపూర్, జనవరి 13 మలయా ఫెడరేషన్‌లో రాజ్యాంగ విషయంగా ప్రవర్తిల్లిన అభివృద్ధినిగూర్చి పరిశీలించి తగిన సిఫార్సులు చేయవానికి గానురాయల్ కమిషన్‌ను నియమించడం ప్రస్తుత పరిస్థితులలో అంత ఉచితంగా కనిపించదని బ్రిటిషు వలసరాజ్యాల కార్యదర్శి శ్రీమన్ గ్రిఫిత్స్ స్పష్టం చేశారు.

మలయాలోనివైనీయవాణిజ్యసంఘంవారు రాయల్ కమిషన్ నేర్పాటు చేయవలసినదిగా అధికారికు గ్రిఫిత్స్‌కు సూచించారు తమూదనకు ఇప్పుడు గ్రిఫిత్స్ తమబాబు సంపాదు

'బ్రిటన్ అమెరికా 49 వ రాష్ట్రం'

లండన్ జనవరి 12 కమెన్‌ఫారిన్ పత్రిక ప్రచురించిన వ్యాసంలో "బ్రిటన్ అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 49 వ దిగా తయారైనా" దని బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి హారీపాలిట్ ప్రకటించినట్లు రుమేనియా వార్తా సంస్థసంపిన వార్తలో ఉన్నది.

'వీటో' అధికారానికి త్వరలోనే స్వస్తి?

ఢిల్లీలోని సమితిప్రతినిధి సూచన

ఇందూర్, జనవరి 13 'వీటో' అధికారాన్ని రద్దుచేస్తూ ఐక్యరాజ్య సమితి నియమావళిని త్వరలోనే సవరించటం జరగవచ్చును' అని న్యూఢిల్లీలో ఐక్యరాజ్యసమితి ప్రాంతీయ కార్యాలయాధికారిగా ఉన్న బి రైట్‌గెబర్ నేడు ఇందూర్ రోటరీ క్లబ్బులో మాట్లాడుతూ సూచించారు.

'సమితి నియమావళిలో చెప్పబడిన జాతి సమానత్వ సిద్ధాంతానికి, వీటో అధికారానికి ఎట్లా సమన్వయం కుదురుతుంది?' అని పథిలో ఒకరు ప్రశ్నించగా, రైట్‌గెబర్ సమాధానమిస్తూ పై అంశాన్ని వెల్లడించారు

"అంతర్జాతీయ శాంతి, సౌభ్రాతృత్వాలను బలపరచదమన్న లక్ష్యమే రోటరీక్లబ్బుకి ఉన్నట్లుగా ఐక్యరాజ్యసమితికి కూడా ఉన్నది ఇదివరకు ఏర్పడ్డ జాతీయ సమితికి, దీనికి ఒక భేదం ఉన్నది. జాతీయసమితి అంటే జయించిన రాజ్యాలు పరాజిత దేశాలను తొక్కిపెట్టి ఉంచటానికి ఏర్పరచిన సంస్థ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ శాంతి, సౌభ్రాతృత్వాలను బలపరుస్తున్నది" అని ఆయన అన్నారు

విద్యుత్ సౌకర్యాభివృద్ధి

న్యూఢిల్లీ, జనవరి 12 విద్యుత్ సౌకర్యాల అభివృద్ధిని గూర్చి ప్రపంచ విద్యుత్ మహాసభవారు నేడిచ్చట చర్చలు జరిపారు లార్డు సిమ్రైన్ ఈ భేటీకు అధ్యక్షత వహించారు.

ఈవిషయాన్ని గూర్చి తీరదనలు చర్చాయి ఇందులో ఒకటి కేంద్ర విద్యాధికార వర్గం వారిది వీరు ఇందులో భారత దేశంలో విద్యుదుత్పత్తి దాని ఉపయోగం మొదలైన విషయాలను గూర్చి వివరించారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు దేశంలో నిర్మాణం లో వున్నాయని, వీటివల్ల ఉత్పత్తి అయ్యే విద్యుత్తు సహాయంతో పరిశ్రమలను నడపడం జరగుతుందని ఇందులో చెల్లడి చేయబడింది

ఉదయం దామోదర్ సూర్యీన ఛర్చ జరిగింది. వి. కె ఎన్ రావు గారు ఇండియాలో మరి దామోదర్ సూర్యీ ప్రదేశంగింపారు కాశ్మీరు, అనంతి రాజ సాగరం, కంధిం చెరువుల నిర్మాణం జరిగి దాదాపు ఒక కొయ్య పంపత్సరాలు కొనసాగుతున్నదని, ఇప్పటికి వాటి క్రింద యింతో అంతట్ట పొలం అవుతున్నదని ఆయన చెప్పారు.

అమెరికాలో విమానదాడి శరణ్యములు

వాషింగటను, జనవరి 12 అమెరికాలో విమానదాడి శరణ్యములను నిర్మించుటకును, ఇతర సైనికశాఖ ఖర్చుకున్నూ 810 కోట్ల డాలర్లు వచ్చించుటకు గాను అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమనకు అధికారమొసంగెడి బిల్లుమీద నేడు ప్రెసిడెంటు ట్రూమను సంతకము చేసెను జాగు 80 కోటి డాలర్లు, అమెరికా సైనికబలము 2 లక్షల 80 వేలు వరకు పెరగవలెనని ప్రెసిడెంటు ట్రూమను తాను పెట్టుకొన్న లక్ష్యమును హెచ్చుచేసెను. ఆపాటికి మొత్తం అమెరికను సేన 84,62 205 ఉండవలెనని ప్రెసిడెంటు ట్రూమను సంకల్పమై యున్నదని సయినికశాఖ సహాయకార్యదర్శి అన్నారు కెన్ఎర్డ్ అన్నది

హాంకాంగులోని బ్రిటిషు పౌరుల రెజిస్ట్రేషన్

హాంకాంగు, జనవరి 13: అత్యవసర పరిస్థితి ఏర్పడే సందర్భంలో సైన్యంలో చేర్చుటకు 17 సంవత్సరాలకు మించిన వయస్సు కలిగిన బ్రిటిష్ పౌరులందరు ఫిబ్రవరి 1 వ తేదీలోగా తమను రిజిస్టర్ చేయించుకోవాలని విధిస్తూ హాంకాంగు ప్రభుత్వం నేడు ఉత్తరువుల జారీచేసినది.

ఈ నిబంధనలు హాంకాంగులోని బ్రిటిష్, బ్రిటిష్ వలసప్రాంతాలు, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, దక్షిణాఫ్రికా, న్యూఫౌండ్‌లాండు, ఇండియా పాకిస్థాన్, దక్షిణ రొడీషియా, సింహళాల పౌరులకు, బ్రిటిష్ ప్రభుత్వ రక్షణక్రింద ఉన్న ప్రాంతాల వారికి, ఐరిష్ రిపబ్లిక్ పౌరులకు కూడా వర్తిస్తవి.

గ్రామోద్యోగుల సభలు

సూరూరు పేట

ఈ తాలూకా గ్రామోద్యోగుల విస్తృత సత్యనారాయణగారి అధ్యక్షతన ఈ కిన మహాసభ జరిగినది. ఎం వి సుబ్రహ్మణ్యంగారు ప్రార్థన ప్రారంభించిరి తుళ్ళూరపాక జగన్నాథరెడ్డిగారు స్వాగత వచనములు పలికిరి. తమ సంఘీయుల కష్టనష్టములను వివరించి పత్వర పరిష్కారము వర్ధిల్లుచుమా కొన్ని తీర్మానములు చేసిరి

సూర్యాపేట

ఈ తాలూకా గ్రామోద్యోగుల సంఘ కార్యకర్తలపనా తీరు ఈరీ ఇచ్చటవారికిని ప్రతి గ్రామమునకు 89 రీతివస్త్ర తయారు చేయుటలో గ్రామోద్యోగులే కొనికపుఖర్చు ధరించవలసి యుండుటకు నిరసించిరి రెవిన్యూబోర్డు అధికారులతో ఈ విషయమై చర్చలజరపమని తిమ సంఘఅధ్యక్షులనిరి

సుంటూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘ కార్యాలయము మంచాళ గ్రామమునందు సుండ్లపల్లి (వెలంపల్లి పోస్టు, ఒంగోలు తాలూకా) కు మార్చినట్లు కార్యదర్శి సుండ్లపల్లి వెంకయ్యగారు ప్రకటించినారు

దీపాల వెలుతురుకుగాని
పగటి వెలుతురుకుగాని
వాడండి Gevaert పాంక్రోమోసా 32°
Gevaert PANCHROMOSA
Allied Photographics Limited BOMBAY • CALCUTTA • MADRAS
అలయిడ్ ఫోటోగ్రాఫిక్సు లిమిటెడ్.
బొంబాయి • కలకత్తా • మద్రాసు

ఇకమీదట సున్నితమైనటువంటియు
శుభ్రమైనటువంటియునైన
క్షవరమునకు
ఎల్లప్పుడు అత్యుత్తమమైన
"జెనిత్" బ్లేడు
నే వాడుడు
5 బ్లాకులకు 5 బ్లేడ్లు
మీ డబ్బు పెట్టి కొనేటందుకు ఇంతకంటె మంచిది వేరేదియు లేదు
తయారుచేయువారు:
హింద్ రేజర్ అండ్ బ్లేడ్ కంపెనీ లిమిటెడ్. బొంబాయి-1.
ఆంధ్రదేశపు ప్రతినిధి:
శ్రీ విజయ కర్మ, 21/108, ప్రకాశంరోడ్డు, బకింగ్‌హాంపేట, విజయవాడ 2

ప్రమాదరక్షణకు
ప్రశస్తమైనది
భీమా
ఎప్పుడేప్రమాదం వచ్చేదీ, ఏక్షణం ఎలా ఉండేదీ తెలియని ఈదినాల్లో
అగ్ని * మోటార్‌కారు * కార్మిక నష్టపరిహారం
నౌకా * ఫిడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు
మాతో సంప్రదించండి
యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్ జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు.
Telephone: 4241 Telegrams: "UNIGEN"
బ్రాంచీలు:
బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)
పిల్లల లివర్ అండ్ స్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిల్లాపాపయ్యపాత్రుడు అండు బ్రదర్సు
11, దక్షిణ మాడవీధి, పైలాకూరు, మదరాసు.
మండపేటలు బ్రాంచి: 7, పారంగపాణి కోవిల, కూర్చువీధి
తిరుచిరాపల్లి బ్రాంచి: 15, తుగరియప్పన్ వీధి, తెప్పకుళం PO

మీరు మెక్లీన్ తో
నేడు పళ్లు తోముకున్నారా?
"నే నెప్పుడూ మెక్లీన్సు వాడుతాను ఎందుచేత నంటే అది నాసోడోని ఎంతో పరిశుభ్రంగానూ, పరిమళ భరితంగానూ చేస్తుంది. మీకిప్పుడు కనబడుతున్నట్టుగానే నాపళ్లను బహుచక్కగా సంరక్షిస్తుంది."
అన్ని దుకాణాలలో టూత్‌పేస్ట్ మెక్లీన్స్ ఒక్కటే. అదివల్ల దుకాణాదారులు మెరుగైనట్టు చేస్తుంది సీటిలోని అమ్లాలను నిలిచేసి, దంత మయాన్ని అరికట్టుతుంది! స్వాసను పరిమళభరిత మొనర్చుతుంది! వాడుటకు అత్యాదరకరమైనది.
మెక్లీన్స్ కెలాసైడ్ టూత్‌పేస్టు పరీక్ష మాత్రప్రకారం తయారైనది. దాని పూర్తి పరిశుద్ధతకు హామీ గలదు.
నేడే మెక్లీన్స్ కొనండి!
అది దుర్వాసనను నివారిస్తుంది.
నోటిని పరిమళభరిత మొనర్చి మీ ఇగుళ్లను సంరక్షిస్తుంది.
పళ్లమీది మరకలను తొలగించి కాటిని దవళతర మొనర్చుతుంది
MACLEANS TOOTH PASTE
MTX 3 PG

నాగరికతగల వారికి
మిక్కిలి యిష్టమైన వస్త్రములు
మైసూరు సిల్కు వస్త్రములు
గవర్నమెంటు సిల్కు వీవింగ్ ఫ్యాక్టరీ, మైసూరు.
Mysore

శిశు పక్షవాతము

మూర్ఛ వరములు సంబంధమైన సమస్త వ్యాధుల సంరక్షణము సర్వ గర్భాశయ వ్యాధులు అతిమూత్ర వ్యాధి మున్నగువాటికి చికిత్సచేయబడును వారీడ పరీక్షలు హామీకిలేదు. 13 వడగుర్ వినాయగర్ వీధి మైలాపూరు

వెయ్యిరూపాయిలు పొందండి

సులభాయాసముగా అర్జించినచో మీరు రూపాయిలు పొందగలుగుదురు. చేజే ఈ విలాసానికి వ్రాయండి Calico Silk Co Post Box 106, Calcutta 1

నోటీసు

ఎస్టేటు ఎపాలిమెంటు ట్రిబ్యూనల్
ఆఫీసు, విజయనగరం
O P. No. 892/1950,

ఓటిమనరు శ్రీ రాజా వెలుగోటి వెంకట కుమార కృష్ణయాచేంద్ర బహద్దూరువారు నెంబరు 8, భగవంతం సుబ్బ వీధి, త్యాగరాయనగర్, మద్రాసు 17 రెస్పాండెంట్ శ్రీ రాజా ఆఫ్ వెంకటగిరి కోటవారు వల్లా

1948 సంవత్సరం నవంబరు 26-వ మద్రాసు ఆక్టు 54 A సెక్షన్ క్రింద వ్యవస్థగా డిపాజిటు చేయబడిన మొత్తమునందు రెస్పాండెంటు గారిల్లు నిటేటనరుకు రావలసిన మొత్తమును రద్దుపరచమని వారు చేసిన పిటిషను నోటీసు నిమిత్తము 15-2-1951 తేదీన నెల్లూరులో బాయిదా వేయబడినది ఆక్షేపణలు యున్న యెడల బాయిదా రోజున 11 గంటలకు నెల్లూరు ఆఫీసులో తెలుపుకోవలెను

కే సుందర రామయ్య,
6 1 51. క్లర్కు

సపత్ లోషన్
మీ మర గజ్జి ఎగ్జిమా మున్నగు వ్యాధులకు మోక్షప్రదము. ప్రతి బోటలు అమ్మబడును
SAPAT & CO,
113, (13) Cavel St
BOMBAY 2



అన్నివికరమైన వీజాలు 8 సం॥ గ్యారంటీ 20 మైక్రాన్సు రోల్డ్ గోల్డ్ సిల్వర్ కేసులు 17 జ్యూయల్స్ వైట్ సిల్వర్ డయల్సు నాణ్యమైన మూవ్‌మెంటు గలవి
నెం 2655 రూ 112
నెం 2661 రూ 100
ఇండియాలో ఎక్కడైనను దొరకని ఉపకరణము
PHOENIX WATCH Co.
169 HORNBY ROAD BOMBAY-1
Branch
129 RADHA BAZAR ST CALCUTTA

Edited Printed & Published by
S Sambha Prasad at the Andhra Patrika Press. No. 7 Thambuchetty St, Madras.

రేడియో

జనవరి 17 బుధవారం

విజయవాడ

ఉ 7-0 తెలుగున వా॥ 7 15 అనంత లక్ష్మీ కీర్తనలు వా (రి) 7-30 వారు పంచి సాంబశివరావు 8-0 ఆంగ్లమున వా॥ 8-15 గీత వళి వి వి హనుమంతరావు

మ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1-0 చిత్రవాణి (రి) మాయలోకం, పంతులమ్మ, పోతిన, సుమంగళి, మావుకారు, భాగీదారు, లీలా మీ వా బ జార్, 1 30 ఆంగ్లమున వా॥ 1-40 గా వ సు ధ (రి) డి చెల్లమయ్యంగార్ (రి) చిత్రాలు సుప్రహ్మణ్యపిళ్లై 1-50 తెలుగున వా॥ 2-0 వేణువు నిలయ విద్వాంసుడు 2 15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు 4 0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా 5-30 ము లు గు శివానందశాస్త్రి వీణ 6-0 ఆంగ్లమున వా॥ 6-10 హిందీలో వా॥ 6-20 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రభుత్వపశు వైద్యశాఖవారి ప్రసంగం. జానపదగేయం విశేషాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం, పేపల్లి భాగవతము పురాణకాలక్షేపం. 7-30 యింకాపాటలు. వి. వి హనుమంతరావు 7-45 మణిత్రయము శుక్రవినీకి శాస్త్రము ప్రసంగం 8 వారుమంచి సాంబశివరావు 8 30 ములుగు శివానందశాస్త్రి వీణ 9 ఆంగ్లమున వా॥ 9-15 శ్రోతలు కోరిన రికార్డులు 9 30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ 7 వ్యాగతము 7-30 కులూ శ్యాగరాజు వీణ 8 ఆంగ్లమున వా॥

మ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిమలొంపలి తమిళమున. 1-30 ఆంగ్లమున వా॥ 1 40 హిందీలో వా॥ 1-50 ఫిలింసంగీతం (రి) 2 10 (బి) పలె 2 15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు. తమిళమున 4 ప్రాథమికపాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 30 పాశ్చాత్య సంగీతం (రి)

సా 5 30 యస్. ఎ రహమాన్ సితార్ 6 0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6 20 వి రంగనాయకి 7-0 ఆర్ జానకి 7-30 అంగతి పమ్మేళనము 7 45 తమిళమున ప్రసంగం 8-0 పళని ఆర్ భాగీరథి 8-30 మర్ల సూర్యనారాయణ మూర్తి 9 0 అంగ్లమున వా॥ 9 15 ఆంగ్ల ప్రసంగం 9 30 (బి) పలె 10-30 ముగింపు

మద్రాసు (బి)

ఉ. 7-0 తెలుగున వా॥ 7 15 మాయవరం ఎస్ రాజం (రి). 7-30 (ఎ) పలె

మ 12 0 కార్మికుల కార్యక్రమం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు ప్రపంచ పక్షిశ్రేణులు యూరల్ పర్వతములు ప్రసంగం ప్రశ్నలు జవాబులు పాఠశాల దినచర్య 1-0 గీతాలు (రి), 1-30 (ఎ) పలె 1 40 ఫిలింసంగీతం (రి). 1-50 తెలుగున వా॥ 2-0 గోటు వాద్యము నిలయ విద్వాంసుడు 2 15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు విద్యార్థుల సమావేశము వ్రాత పరీక్షలకంటే నోట పరీక్ష మేలు. చర్చ హిందీ పాఠము 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు ప్రపంచ విచిత్రములు పశువులు మిగతా ప్రసంగం బడిలో జాబుకళాల అనుభవము అంధులో సంగీతము.

సా 5-30 (ఎ) పలె 6 30 సాయం సంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (ఎ) పలె 7 45 లిపిసంస్కరణ ప్రసంగం వి వి కృష్ణారావు 8 రక్తి ముక్తి సంగీత యాపకము 8 30 (ఎ) పలె 9 30 టి. ఎస్ రామమూర్తి వేణువు 10 శాస్త్రీయ సంగీతం (రి) 10-30 ముగింపు

హైద్రాబాద్

ఉ 7 తెలుగున వా॥ 7-15 నేటి కార్యక్రమ సమీక్ష హిందీలో 7 20 వయోలిన 7 30 కమలారాణి సుందరం 8 ఆంగ్లమున వా॥ 8 15 ఖయాల్ రఘుబాధమిశ్ర 8-30 భావగీత్ ధజజ్ మాధవరావు 8-45 సితార్ అబ్దుల్ హాలిం జఫర్ ఖాన్

మ 12 30 హేమంతకుమార్ ముఖేర్జీ (రి) సరోజ్ ఖాన్ (రి) 1 10 సంగీతసుధ (రి) 1 30 ఆంగ్లమున వార్తలు 1-40 ఎస్ కె వసంతకోకిల (రి) 1 50 తెలుగున వార్తలు

సా 5-30 పిల్లల కార్యక్రమం హిందీలో 6 ఆంగ్లమున వార్తలు 6 10 స్థానిక ప్రకటనలు 6-20 తుమ్రీ ధజజ్ లక్ష్మణరావు 6-35 కారి సెట్ బలరామ్ 6-45 గ్రామసీమ, 7 తెలుగున వా॥ 7 15 గ్రామసీమ 8 15 ఆంగ్ల ప్రసంగం 8-30 శాస్త్రీయ సంగీతం రఘుబాధ్ మిశ్ర 8 45 మోహన్ తారా అజీన్ కాన్ 9 ఆంగ్లమున వా॥ 9 15 హిందీలో వా॥ 9-30 శ్రోతలు కోరిన పాటలు (రి) 10-15 ముగింపు

న్యూఢిల్లీ, జనవరి 14 ఈనెల 7 వ తేదీన్ అఖిలభారత వారంలో భారతప్రభుత్వం వారు తిరుగు ప్రాంతాలకు 6,7250 టన్నుల ఆహారధాన్యాలు పంపించారు. అందులో బొంబాయికి 10,900 టన్నులు, మద్రాసుకు 8,850 తిరువాంకూరు- కొచిన్‌కు 6,000 టన్నులు, మైసూరుకు 5 700 టన్నులు, తితి మ్మ ప్రాంతాలకు 26,800 టన్నులూ లభించాయి.

'ఆసియా మాతృపరిషత్ పాశ్చాత్యులు గమనించాలి'

ప్రపంచశాంతి సాధన కృషి ప్రాధాన్యం: బి. బి. సి. లో భారత ప్రధాని నెహ్రూ ఉద్బోధ

లండన్, జనవరి 13 మనం శాంతిని వాంఛిస్తూ వున్న పక్షంలో శాంతి భావనను మనం అలవరచుకోవాలి ఆశాంతిని పాధించే ప్రయత్నంలో మనపట్ల అనుమానాలను పెంచుకొన్న వారిని, మనపట్ల విరోధభావం పెరవుతున్నట్లు మనం భావిస్తున్న వారిని గూడా మన ప్రక్కకు తిప్పుకోడానికి ప్రయత్నంచేయమని నేటిరాత్రి లండన్ నుండి రేడియోలో మాట్లాడుతూ భారతప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించారు

మనం చెప్పేమాటలను ఒకరు అర్థం చేసుకోవాలని మనం ఎట్లా భావిస్తున్నామో, అట్లాగే వారు చెప్పే విషయాలను గూడా మనం అర్థం చేసుకోవడం అవసరం అంగుకు మనం ప్రయత్నించాలి యుద్ధం అంటూ, బెదిరింపులంటూ, పడిచే పరిభాషలతో శాంతిసాధన తాత్పర్యం పడిటంలో ఎటి లాభమున్నూ లేదు అని ఆయనస్పష్టం చేసారు

ఈ సందర్భంలో ఆయన తన శ్రోతలను, ఇండియా, ఇంగ్లండులు ఏ విధమైన శాంతి భావంతో తమతమ గాదాలను పరిష్కరించుకున్నది పరికించవలసిందని కోరారు. ఎంతో కాలం వారికి మాటు పోరాటంజరిగింది. అయినా మా మధ్య సమస్యలను శాంతియుతంగా ఆలోచించుకొని, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని నిశ్చయించుకొని, అట్లా ఆ సమస్యల అన్నింటిని పరిష్కరించుకోవడమే కాక, ఈ పేరిమైన సౌహార్దభావాన్ని, స్నేహసంబంధాన్ని ఏర్పాటుచేసుకో గల్గాం అని పండిత నెహ్రూ వివరించారు

ఒకజాతికి మరొకజాతికిమధ్య, ఒకదేశానికి ఇంకొకదేశానికి మధ్య తగాదాలున్నప్పుడు యీ విషయాన్ని ఉదాహరణగా మనస్సుల్లో పూచుకోవడం మంచిదని, ఈ రకంగా సమస్యలను, తగాదాలను పరిష్కరించుకోవడం జాగరీకి మైన పద్ధతి అని, ఇటువంటి సమస్యను పరిష్కరించుకోవాలన్న ఆతరువాత కోపతాపాలకు సావకాశం వుండదని ఆయన విశదం చేసారు.

ఇంగ్లండు రాజడం అంటే తన కెప్పుడూ సంతోషమేనని నెహ్రూ అన్నారు కాని ఈ సారి ఆ సంతోషం ప్రపంచం ఎదుర్కొంటున్న గడ్డుసమస్యల మూలంగా కొంత మొక్కబోయిందన్నారు ఈ సమస్యల మూలంగా అమితమైన బాధ్యత తమ అందరిమీద పడిందని, వాటిని గురించి ఈ సందర్భంలో ఇప్పుడు ప్రసంగించడం తనకు అంత లేశిత అయిన విషయం కాదని ఆయన చెప్పారు ఇక్కడ వారు అనేకమంది స్నేహితులవున్నారు. వారిని నొప్పించడం వారు మర్యాదగా కనిపించడంలేదు. అయినా ఇండియా ఇంగ్లండులు లక్ష్యం ఒక్కటిగా వున్నందువల్ల నూ, దానికోసం ఈ రెండు దేశాలు కలిసిపని చేస్తూ వున్నందువల్ల నూ, ఇంగ్లండులో తన పట్లవున్న స్నేహసౌహార్దభావం మిక్కుటంగా కనిపిస్తున్నందువల్ల నూ తానే అవసరంలో ఈ కొద్దిమాటలైనా చెప్పడానికి సాహసించానని ఆయన అన్నారు

ఇండియా, ఇంగ్లండు ఒకే ప్రయోజనాన్ని ఆశించి పనిచేస్తున్నాయన్నారు ఆ ప్రయోజనము ఏమిటికి అని ప్రశ్నించి, అది యుద్ధాన్ని పరిహరించడం, శాంతి కాపాడటం అని నెహ్రూ ప్రత్యుత్తరంగా చెప్పారు. మాతరంవారిలో చాలా మంది కాలం గడిచి, పళ్ళిమదశలో పడిపోతున్నది అందువల్ల మాతరంగతి ఏమిఅవుతుంది అన్నది మాకు అంతగా పట్టేవిషయం కాదు కాని కొట్లకొలది జనానికి ప్రపంచానికి ఏమి జరుగుతుంది అన్నది అంతి లేశికగా కొటిపారవేయు వలసిన విషయం కాదు ఈ రోజున ఈ ప్రపంచ ప్రజ ప్రతు కు ఒక రకంగా వాయిదాపడ్డ ఉరిశిక్ష లాగా వుంది ఏరోజు కారోజు యుద్ధం తప్పదేమిటిరా అన్న భావం వారి మనస్సులో పాకిపోయేటట్లు చేసే వాతావరణం ఒకటి ప్రబలం అవుతూ అవతరిస్తున్నది యుద్ధం అనే ఈ గోతిలోకి మనల్ని ఎవరో తోలబడుతున్నట్లు గూడా కన్పిస్తున్నది మనంపట్టి నిస్సహాయులుగా మాత్రం వున్నాము. బాధ్యత, అధికారం గల వ్యక్తులు రోషం, ప్రతీకారం, బుద్ధి చెప్పడం ఈ రకమైన భావంలో మాటాడు తున్నారు ధిక్కార అంటూ పిరంతా ఉపన్యాసాలు ఇస్తారు కాని వారు చేసే ప్రతిపని అధ్వానమగు మాటకి బదులో నాశనం చేసేదిగా వుంటున్నది శాంతిని గూర్చి ఎక్కువగా పిరు మాట్లాడుతూ వుంటారు కాని వారిచేతులు యుద్ధానికి ఉస్కుబంగా వుంటున్నాయి.

ఈ విధంగా ఒక విలయం వైపుకు లోకం పంగిపోతున్నది అయితే, ఈ గమనాన్ని ఆపలేనంతటి అవహాయులమై మనం వున్నామా? అని నేను ప్రశ్నిస్తున్నాను ప్రపంచంలో అన్ని రాజ్యాలలోని ప్రజలలో అధిక సంఖ్యాకులు శాంతిని వాంఛిస్తూ వున్నారు అందువల్ల ఈ విలయం అంటూ సంభవించకుండా మనం ఆపగలమన్న నమ్మకం నాకువుంది ఈ ప్రజకు ఎవరికి యుద్ధం అంటే ఇష్టం లేనప్పుడు ఈ విధంగా కొన్ని శక్తులు, వారికి అతీతమైనవి, వారిని ఈ విధంగా ఎందుకోసం విలయం దిక్కుగా నడిచేట్లు చేస్తున్నాయని ప్రశ్న వస్తుంది రాజకీయ పేత్తలు, రాజ కార్యదక్షులు అయినవారు కొన్ని విధానాలద్వారా శాంతికోసం కృషి చేస్తూ వుంటారు. ఈ విధానాలన్నీ అతి జాగ్రత్తగా పొందుపరిచిన కట్టడాలతో నిండివుండి, సూత్రాలకు వలె వుంటాయి జరిగిన పది రోజులుగా కామన్వెల్తు ప్రధానులు ఇచ్చట సమావేశమై ప్రపంచ శాంతిని గూర్చి చర్చించారు. అంతా గూడా మన సూచ్ఛరిగా శాంతికోసం తపాతపా లాడుతూనే వున్నారు మా యీ కృషికి తగిన ప్రతిఫలం కట్టేటట్లు ఇనుపపొరుగువారు సహాయం చేస్తారని భావిస్తున్నాను అయినా ఇట్టి సూత్రాలకన్నా ఎక్కువగా అవసరమైన విషయం ఒకటివుంది అది ఏమిటంటే, శాంతియందు మనకారం, అంతర్జాతీయ వ్యవహారాలలో జాగరికంగా ప్రవర్తించడం, ఇది చాలా ముఖ్యం.

ఇప్పుడు మనం మన సమస్యలను, వాక్కులను, కర్మలను శాంత్యవ్యవస్థలుగా చేయాలి యుద్ధం అన్న భావనను పరిహరించాలి శాంతినిగూర్చి అడపాదడపా కొన్ని మాటలు వినిపిస్తున్నమాట నిజం అయినా, మనం మన అందరి మనస్సుల శాంతియందు లగ్నం చేయాలని, నేను కోరుతున్నాను.

ప్రస్తుతం మనం అంతర్జాతీయమైన ఒక ఉపద్రవాసురంలో చిక్కుకొని వున్నాము ఒక విధంగా ఆలోచిస్తే ఇది మనుష్య వ్యక్తి యొక్క పురుషకారాలకే పరీక్ష మనుషుంగా కన్పిస్తున్నది మనం ఎంతో ప్రభావంకలిగిన నాగరికతను సృష్టించుకొన్నాము ఎన్నో మహా విషయాలను సాధించాం భవిష్యత్తులో ఇంతకన్నా మొక్కువ అయిన విషయాలను సాధించగలమని కలలుగూడా కంటున్నాము కాని తా సాధించిన మహా విషయాలు మహానీయమైనవే అయినప్పటికి, వీటిని సాధించిన మానవలోకంమాత్రం జాగరికతయొక్క మూల తాత్వానికి జాబాటికి దూరమై పోతున్నట్లు కన్పిస్తున్నది అసలు సంస్కృతి అన్నది కాని, జాగరికత అన్నదికాని, మనుష్య పొందిన పరాకాష్ఠలోను, మనుష్య వ్యక్తి ప్రవర్తనలోను రూపొందుకొంటాయి గాని ఈ సాధించిన సర్వమైన భౌతిక విషయాభివృద్ధి మనకు తాత్కాలికమే అందులోను యుద్ధం అంటూ సంప్రాప్తమైనప్పుడు జాగరిక ప్రవర్తి ఎదురుబోరుగు తిగ్గినట్టి పోతుంది మన మన్యము తిరిగి ఏ జంతు ప్రవృత్తికో అవలంబించినట్లు అవుతుంది అందువల్ల ఇప్పుడు మనం పేరుకోవలసిన ప్రశ్న ఒక్కటి వుంది. ఆ రకమైన పశు ప్రవృత్తికి తిరిగి ఈ మనుష్యను లగిపచేయడానికి మనం ఉన్నముఖుల మారుతున్నామా?

నేను సంపూర్ణమైన అహింసా వాదిని కాదు పరిపూర్ణ ప్రపంచం స్థితి ఎలా వున్నదంటే హింసలేక అది నడవదన్నట్లు వుంది అందు ఎటువంటి ఆవాంతరం వచ్చినా దానిని ఎదుర్కోడానికి సంసిద్ధులై వుండవలసిన అవసరంవుంది దురాక్రమణ అంటూ తలపెట్టితే, దాన్ని మనం ఎదుర్కోవాలి ఏ ఇతరమైన దుష్టశక్తికి తలవంచి దాన్ని మనం శిక్షించాలి అసలు దుష్టశక్తులకు తలఒగ్గబంకన్నా హీనమైనది ఇంకోటి లేదు. కాని ఈ దుష్టశక్తిని శిక్షించాలన్న ఆత్రంలో మనఒళ్లు మరచి మనం ప్రవర్తించడంగూడా గుప్తంగానే భాసిస్తుంది ఏదుష్టశక్తిని ఎదుర్కోవాలనుకొన్నా, మనంకాంతి భావనా పరిస్థితుల కోల్పోరాదు భయంచేతగాని, అసహనంచేతగాని, మరకారణంచేతగాని, మనకు ప్రతికర్తంలో వున్నవారిని హృదయపూర్వకమైన స్నేహశీలంతో పరిగ్రహించడానికి మనం ఎప్పుడూ సిద్ధంగా వుండాలి మహాత్మాగాంధీ మాకు నేర్పిపోయిన పాఠం ఇదే మేము అల్పులం అన్న సంగతి తెలిసివుండే, ఆయన చేసిన ఈ మహాబోధ మనసరించి ఉద్దీపనాన్ని పొందుతూ వుంటాం

ఆసియాలో ఎన్నో మార్పులు కన్పించి మనలో చాలామంది, అందులోను ముఖ్యముగా పాశ్చాత్య దేశాలవారు ఈ మార్పుల యొక్క పరిమాణాన్ని గాని, గురుత్వాన్ని గాని గ్రహించినట్లు కన్పించదు కాని చరిత్రపొందిన ఈపరిణామం అనతికాలపు మహా ప్రణాళికం మనస్సులలోను, ఆర్థిక రాజకీయాది రంగాలలో కన్పిస్తున్న మార్పులలోను తప్పకుండా గోచరమౌతుంది ఆసియాచరిత్ర అల్పమైన దేమీ కాదు కొన్ని యుగాలుగా అది ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధపాత్రను నిర్వహించింది కాని జరిగిన రెండు శతాబ్దాలుగా ఆచరిత్ర అంత రాహుగ్రస్తమై పోయింది ఇప్పుడు కక్షలుమలుముకుంటూ నిద్ర మేల్కొంటున్నది పలపరాజ్యపాలబాధి కారం క్రమంగా క్షీణిస్తూ పోతున్నవి. ఈమార్పు పల ప్రపంచ సంతులాస్థితిలో ఎన్నరాని మార్పువచ్చింది పూర్వపుస్థితి ఈప్రపంచానికి తిరిగి వస్తుందని భావించడం పట్టపగలు కలలుకనడంవంటిది ఈ విషయాన్ని అంతాగమనించాలి మరో విషయం ఆసియాతత్వానికి శాంతియుతమైన భూభుజం కాని అది కొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొంది. ఆ స్వాతంత్ర్యం అంటే దానికిఎంతో మమకారం స్వాతంత్ర్యాన్ని కూర్చిన చైతన్యం దాన్ని ఎప్పుడూ ఆవేశించిఉంటుంది ఒకప్పుడు అటి స్వతంత్రతాభావం పొక్కల్యమేచిన్నప్పుడు తిప్పుదారిలో అడుగుపెట్టినా పెట్టవచ్చు. పైగా దాన్ని తప్పిమాదకోణంలో అంటేకోటి సమస్యలు కూడుకొనివున్నాయి అందువల్ల తిక్కప్రపంచంతో పొర పొచ్చాలు లేకుండా శాంతిగా బ్రతకాలని అది ఆశిస్తున్నది అట్లాఅని ఎదురోచ్చి పెత్తిమాద ఎక్కితామంటే, అటా ఎక్కించుకోంగుకు సిద్ధంగా వుందని మీరు ఎప్పుడూ భావించవద్దు. బూజుపట్టిపోయిన పలపరాజ్యాల ఉనికిని సహిస్తుందని గూడా భావించవద్దు. తాను కొత్తగా ఒకహోదాను పొందించింది. ఆ హోదాను అంతా గుర్తించాలని అది వాంఛిస్తున్నది

ఆసియాలోతోచిన ఈ మార్పులన్నింటిని మీరు సావధానులై, పూనుభూతిపరులై గమనించాలి. ప్రపంచంలో యూరపు ఆసియా, అమెరికా ఇంకా తిదితిర ప్రాంతాలు ఒకరిని ఒకరు తమ విధంగా అర్థంచేసుకోవడం అవసరం ఆశ్చర్యకాలో పలపరాజ్య స్థితి ఇంకా అట్లాగే వుంది దాన్ని మనం విస్మరించేందుకు వీలు లేదు పాతకాలపు సిద్ధాంతాల ప్రసక్తి తగ్గాలాన్ని ఎంతమాత్రం పొగుపరుస్తుందనుకోవద్దు ఆసిద్ధాంతాలు ఇప్పుడు పనికి రావు ఒక కొత్తమార్గం ఒక కొత్త ఆలోచన ఇప్పుడు అవసరంగా కన్పిస్తున్నాయి అట్టి మార్గాలూ, అట్టి ఆలోచనలూ కన్పిస్తే ఆసియా ఎంతో అదృష్టమైన స్నేహపూర్వకాన్ని పరిహరించి, సహకరిస్తుంది

ఆసియా దేశాలు స్నేహాన్ని, సహకారాన్ని వాంఛిస్తున్నాయి. ఆ దేశాలు బ్రహ్మాండమైన సమస్యలను పరిష్కరించుకోవలసివుండటమే ఇందుకు కారణం అందులోను ఈ సమస్య ఎజల దైనందిన జీవితాలకు సంబంధించినవి ఆహారం, తక్కువ, విశేష ప్రదేశం పేటికి సంబంధించినవి ఇటి సమస్యల్లో తిలలు దూర్చిన వారికి అంతర్జాతీయమైన కల్లోలాలలో పేలు పెటాలన్న కోరిక వుండదు కాని, ఈ వాంఛితం ఇట్లా వుండి, వారు మాత్రం బలవంతంగా ఈ సంఘర్షణల లోకి లాగబడుతున్నారు

ఆసియాలో కొప్పు కొప్పు రాజ్యాలు అవతరించాయి. గడిచిన కాలంలో అది అనధీనంచిన అనంత ప్రశ్న నీ వాటి మనస్సుల్లో ఇంకా పచ్చిపచ్చిగా వేలుంది ఇప్పుడు అది ఉజ్జ్వల భవిష్యత్తుపై దృష్టిసారించి /ముందుకు నడుస్తున్నాయి ఇండియా, పాకిస్తాన్, బర్మా, సీలోను, ఇండోనీషియా కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందాయి చైనా ఒక కొత్త రూపాన్ని ధరించింది, ఒక కొత్త ఆకారాన్ని పొందింది మీకు ఆరూపం ఆకారం నచ్చవచ్చు, నచ్చకపోవచ్చు అయినా ఆ ఎత్తిన కొత్త ఆకారం పూర్వాన్యమైనదికాదని, అది మహాశక్తివంతము, చైతన్యవంతము అయినదని అంగీకరించితీరాలి చైనా తాను పొందిన ఈ నూతన పరిణామ విశేషంలో కొన్ని సందర్భాలలో బడిచిపడ్డతి తాకు చాల విచారాన్ని కల్గించినమాట నిజం కాని చైనా చరిత్రయేమి, ఇతర ఆసియా దేశాల చరిత్ర అయితేనేమి, దీర్ఘకాలం పోరాటాలలోను, నిస్పృహలలో పడిచి పోయిందని మీరు మరిచిపోరాదు పాశ్చాత్యవాద రాజ్యాల వారిపట్ల చూపిన అసాదారణము, పహించిన అపసవ్యప్రవర్తనగూడా మీరు గుర్తుంచుకోవాలి ఆసియా దేశాలను పరామర్శించాలో చూడడానికి ఈ పాశ్చాత్య వాద దేశాలు నిరాకరించిన విధానాన్నిగూడా మీరు మరిచి పోకూడదు అనంతకోటి ప్రజానీకంయొక్క ఆర్ద్రభావాలన్ని పూరికి తిరస్కరించిపారవేయడం ఎన్నడూ మంచిదికాదు ఇప్పుడు అది అసలు క్షేమకరం అంతేకాదు కాగు.

చైనాతో మాకు 3 వేల సంవత్సరాలు స్నేహసంబంధం వుంది మాకు వారికి అభిప్రాయభేదాలు వున్నాయి అప్పుడప్పుడు అవి తలపట్టకా కొనసాగుతూంటాయి కాని ఆ జరిగిన రెండు వేలసంవత్సరాల చరిత్రా మాకళ్ళ ముందుఆడి, ఆ పురాతన విజ్ఞానం అంతా మా మనస్సుల్లో తోచి, ఒకర్ని ఒకరు అర్థం చేసుకు నేటట్లు చేస్తున్నది చైనాతో మేము ఆ స్నేహసంబంధాన్ని దృఢతరం చేసుకోవాలని ప్రయత్నిస్తూనే వుంటాము. ఆసియా ఖండంలో శాంతి ఈ సంబంధం మీద నే ఆధారపడి వుంది

ఇప్పుడు అందరివి గగ్గోలు పెడుతున్న ప్రపంచ ప్రాథమిక సమస్య

ఆర్థిక, పారిశ్రామిక, వ్యాపార విషయాలు

చక్కెర పరిశ్రమ

మిల్లు యజమానుల సభలో ముఖ్యోద్బోధ

న్యూఢిల్లీ, జనవరి. 13 పంచదార పరిశ్రమ, ప్రభుత్వం చేకూర్చు బలమైన అన్ని విసులు కాలాను కల్గించింధని, ఇక ఆ పరిశ్రమే తన భాగ్యతిలను సరిగ్గా నిర్వర్తించ వలసి వున్నదని కేంద్ర ఆహార - సంతి శ్రీ ఎం మనీ ఇండియన్ పంచదార మిల్లుల అసోసియేషన్ 18వ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

సర్దార్ పటేల్ ఆదేశం ప్రకారం చేసిన ప్రయత్నాలన్నిటికి ఫలితంగా పంచదార ఉత్పత్తి అవసరమైనంతగా పెరగలేదని 14 లక్షల టన్నుల ఉత్పత్తి చేయగల్గి వున్న పంచదార మిల్లులు 9 75 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసినాయని ఆయన అన్నారు

ఒక మనిషిని గాని, ఒక పరిశ్రమను గాని, నోట్లో ముద్దలు పెట్టి పోషించడం అన్న దే కలకాలం కొనసాగే విషయంగాని, ప్రయోజనకారి అయిన విషయంగాని కాదని శ్రీయుక్తి అన్నారు మన పరిశ్రమలు విదేశీ పంచదార పోటీని ఎదుర్కొనేందుకు వీలుగా ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవడం అవసరమని ఆయన హెచ్చరించారు.

పంచదార పరిశ్రమకు ఇచ్చిన రక్షణను ఉపసంహరించినందువల్ల ఆ పరిశ్రమకు ఎటి కష్టము వాటిల్లక పోవడం సంతోషదాయకమని, అయినా ప్రభుత్వం విదేశీ పంచదారమీద విధిస్తున్న రివన్యూ సుంకం ఈ పరిశ్రమకు రక్షణగానే భాసిస్తున్నదని ఆయన స్పష్టం చేసారు.

ఈ పరిశ్రమల అభివృద్ధికి ఏరాష్ట్రాని కారాష్ట్రం పంచదార మిల్లుల క్రింద భూములు కూర్చడం చాలా మంచిమార్గం అని ఆయన సూచించారు

12 లక్షల టన్నుల ఉత్పత్తి

న్యూఢిల్లీ, జనవరి 13 వచ్చే రెండు సంవత్సరాలలోను పంచదార మిల్లులు అనుసరించి ప్రకారం 12 లక్షల టన్నుల పంచదారను ఉత్పత్తి చేయగలవని పంచదార మిల్లుల అసోసియేషన్ వారు తీర్మానించారు.

పంచదార మిల్లులు ఈ విధంగా 12 లక్షల టన్నుల పంచదారను ఉత్పత్తి చేయాలంటే, బెల్లం ధరను, పటికి బెల్లం ధరను సమంగా కంట్రోలు చేయాలని ఈ తీర్మానంలో పేరుకొన్నారు.

తాటిబెల్లం, తాటికలకండలకు ధరల కంట్రోలు లేదు

న్యూఢిల్లీ, జనవరి 14 తాటిపనకంలో తయారైన బెల్లం, కలకండలకు భారత ప్రభుత్వంవారు ధరల కంట్రోలు విధించలేదని వ్యవసాయమంత్రివర్గంవారి ప్రకటన తెలుపుతున్నది. ఈ వస్తువుల స్వేచ్ఛాపంపిణీకి ఎలాంటి ఆధ్యంతరాలూ లేవనికూడా సదరు ప్రకటన తెలుపుతున్నది.

చక్కెర, బెల్లం ఉత్పత్తి

దార్లకు చెరుకు పంపిణీ

న్యూఢిల్లీ, జనవరి 12 దేశంలో పంచదార కొరత తీరడానికి చెరుకు పంపకం పంచదార మిల్లులమధ్య, బెల్లం ఉత్పత్తి దారమధ్య సరిగ్గా జరిగేటట్లు చూడాలని అఖిలభారత పంచదారమిల్లుల సంఘం వార్షిక సమావేశానికి అధ్యక్షతవహించిన శ్రీ హరిరాజస్వరూప్ సూచించారు

ఈ పంపిణీ సరిగ్గా జరిగేనిమిత్తం ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేయాలని, పంచదారమిల్లులకు చెరుకును పండించే నిమిత్తం పొలాలూ ఉండేటట్లు చూడాలని గూడా శ్రీ స్వరూప్ సూచించారు

పంచదార ఉత్పత్తిని అధికం చేసే విషయంలో పారిశ్రామికులు ప్రభుత్వంతో చేతులుకలిపి పని చేయగలరని ఆయన తోమా ఇచ్చారు. దేశానికి అవసరమైన పంచదారకు సంతా ఉత్పత్తిచేసేశక్తి దేశంలోని పంచదారమిల్లులకు ఉన్నదని, అయినా, వాటి అధీనంలో లేని కొన్ని పరిస్థితులవల్ల ఈ కొరత ఏర్పడుతున్నదని ఆయన అన్నారు. పేలింగు ధరలను సరిగ్గా ప్రభుత్వం అమలు జరిపగల్గితే, ఉత్పత్తి అధికంకావడ అవకాశం వున్నదని, ఇప్పుడు ప్రభుత్వం పంచదారకు నిర్ణయించినధర తక్కువగా ఉన్నదని ఆయన అన్నారు పంచదారమీద కంట్రోలు తొలగిస్తే పరిస్థితిఅంతా కాసుపడిపోతుందని, ప్రభుత్వం తన కంట్రోలు తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలు హర్షించదగినవని అన్నారు.

పంచదార ఖరీదును ఎంత తగ్గించాలని పారిశ్రామికులు ప్రయత్నించినా, అది కొనసాగి రావడంలేదని దానికి కారణం కార్మికులకు ఎక్కువ కూలిని చెల్లించవలసి వస్తూ వుండటమేనని ఆయన పేర్కొన్నారు. ఆగ్రకాల అమ్మకాలపన్ను గూడ